తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

మంగళవారం
09 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :

## ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, కార్పొరేషన్ నవంబర్ 09 ( జనంసాక్షి)**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ , అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ఎల్నినో నేపథ్యంలో పంట రుణాల వడ్డీ మాఫీ చేసి రెన్యువల్ చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పత్తికి, మిర్చికి 50 వేల రూపాయలు వరి పంటకు 30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని, కూరగాయల, పండ్ల తోటలను కోతుల బెడద నుంచి రక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం మోటమర్రి గ్రామ సర్పంచ్ ఎం. సురేష్ గ్రామ పరిధిలోని ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణా కొరకు అధికారికంగా అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మైన్స్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెనుబల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ కొండ్రుపాడు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుని కేటాయించవలసిందిగా కోరుతూ గ్రామ పెద్దలు దరఖాస్తు సమర్పించగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ ప్రాధాన్యత క్రమంలో సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.జిఓ 59 దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సంబంధిత జిల్లా అధికారులను అడిగి, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నవంబర్ 20వ తేదీలోగా పూర్తి చేయాలనీ, భూమి విస్తీర్ణం, హద్దులు, భూమి స్వభావాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలనీ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



### అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి

## సంక్షేమ పథకాలు అందించాలి

❍ గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
❍ ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం నవంబరు 09 (జనంసాక్షి)**

మారుమూల ఆదివాసీ గ్రామాల్లో నివసిస్తున్న అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశించారు. గిరిజనులు ఎంతో నమ్మకంతో గిరిజన దర్బార్‌కు వచ్చి తమ సమస్యల పరిష్కారం కోసం అందించే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ మధుకర్, ఏడీఎంహెచ్ఓ సైదులతో కలిసి పీవో వివిధ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపించి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గిరిజన దర్బార్‌కు పెద్ద సంఖ్యలో వివిధ సమస్యలపై దరఖాస్తులు అందాయి. ముఖ్యంగా పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడం, ఇప్పటికే ఉన్న పోడు పట్టాల్లో పేర్ల మార్పులు, రైతుబంధు, రుణ సదుపాయాలు, ఎంఎస్ఎంఈ పథకం ద్వారా సబ్సిడీ రుణాలు, కొత్త మత్స్యకార సంఘాల ఏర్పాటుకు అనుమతులు కోరుతూ అర్జీలు వచ్చాయి. అలాగే వ్యవసాయానికి సౌర విద్యుత్ సదుపాయం, బోర్లు, మోటార్లు మంజూరు చేయడం, గిరిజన గ్రామాలు, పంట పొలాలకు మూడు ఫేజ్‌ల విద్యుత్ సరఫరా, వ్యక్తిగత రుణాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాల కోసం శిక్షణ కల్పించాలని పలువురు కోరారు. దీర్ఘకాలిక వ్యాధులతో

వార్తా లోపలి పేజీలో



## ప్రైవేట్ చిట్టీల పేరుతో రూ.55.33 లక్షల మోసం

### ముగ్గురు అరెస్ట్

**కొత్తగూడెం క్రైమ్, నవంబర్09 (జనంసాక్షి):**

ప్రైవేట్ చిట్టీల పేరుతో ప్రజల నుంచి రూ.55.33 లక్షలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని న్యూ గొల్లగూడెంకు చెందిన కట్టుల సరోజ (62), కట్టుల చంద్రకళ (37), కట్టుల కుమార్ (40) కలిసి మొత్తం 11 ప్రైవేట్ చిట్టీలు నిర్వహిస్తూ ఖాతాదారుల నుంచి రూ.55,33,745 వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. చిట్టీల ద్వారా వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించకుండా ఖాతాదారులను మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.

వార్తా లోపలి పేజీలో

## మధిర ప్రజలకు దూరమైన ప్రభుత్వ వైద్యం

❍పాత ప్రభుత్వ ఆసుపత్రిని తెరవండి
❍ మధిర ప్రజల డిమాండ్

**మధిర, నవంబర్ 9 (జనంసాక్షి):**మధిర పట్టణ ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ హాస్పిటల్ లేకపోవడంతో వృద్ధులు, చిన్నపిల్లలు, పేద, మధ్యతరగతి ప్రజలు

వార్తా లోపలి పేజీలో

## ప్రజావాణి దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలి: కలెక్టర్ అంకిత్

❍ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి
❍ పెండింగ్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 09 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య స్వభావం, అర్హతలను బట్టి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వినతులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు

వార్తా లోపలి పేజీలో

## ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

❍ ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలి ❍ సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

**భద్రాచలం నవంబరు 09 (జనంసాక్షి)**

డివిజన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ మండలాల ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు వివిధ సమస్యలపై ప్రజలు తమ ఫిర్యాదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఏవో భగవాన్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ వినయ్ శీల శ్రీరామ్, డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జనంసాక్షి

# ప్రజావాణి దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలి: కలెక్టర్ అంకిత్



సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఒక శాఖకు సంబంధించిన సమస్య పరిష్కారంలో ఇతర శాఖల సహకారం అవసరమైతే పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నమోదు చేసి, సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలు తమ సమస్యలపై వినతులు సమర్పించే టప్పుడు పూర్తి వివరాలతో పాటు సంబంధిత ఆధార పత్రాలను జతచేయాలని సూచించారు.

**ప్రజావాణిలో అందిన వినతుల్లో కొన్ని:**

సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం తండాకు చెందిన లకావత్ రమేష్ తన తండ్రి మాన్య రెండేళ్ల క్రితం మరణించారని, ఆయన పేరుపై ఉన్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టాను తన పేరుపై బదిలీ చేయించుకునేందుకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని కలెక్టర్‌కు విన్నవించారు. పట్టా బదిలీ కాకపోవడంతో రైతు భరోసా పొందడంతో పాటు పత్తి విక్రయానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తన సమస్యను పరిష్కరించి పట్టా బదిలీ చేయాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించిన కలెక్టర్ తగిన చర్యల నిమిత్తం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఎండార్స్ చేశారు.కొత్తగూడెం పోస్టాఫీస్ నుంచి హేమచంద్రపురం వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారిందని, భారీ లారీల రాకపోకల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో పాటు విపరీతమైన దుమ్ము, ధూళి వ్యాపిస్తోందని శేషగిరినగర్‌కు చెందిన లక్ష్మీదేవి వినతిపత్రం సమర్పించారు. దుమ్ము, ధూళి కారణంగా గ్రామ ప్రజలు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు అప్పటివరకు రోజుకు మూడు పూటలా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించి దుమ్ము వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతిపై తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్‌కు కలెక్టర్ ఎండార్స్ చేశారు.ఇల్లందు పట్టణంలోని రెండో నంబర్ బస్తీ, ఐదో వార్డుకు చెందిన 70 ఏళ్ల మొండయ్య తనకు వినికిడి లోపం ఉందని, కుమారుడు మరణించినప్పటి నుంచి కోడలు, మనవడు తనను పట్టించుకోవడం లేదని, గత కొన్ని రోజులుగా తనపై దాడులకు పాల్పడుతూ దూషిస్తున్నారని, మూడు రోజులుగా భోజనం కూడా పెట్టడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తనకు రక్షణ కల్పించి, తనను వేధిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్ తగిన చర్యల నిమిత్తం పోలీసు శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.టేకులపల్లి మండలం జత్య తండాకు చెందిన భూక్యా పూల్ సింగ్ తమకు వంశపారంపర్యంగా 3.26 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, జత్యా తండాలో తన భార్య పేరుపై మరో ఎకరం భూమి ఉందని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ భూముల మధ్య నుంచి ప్రవహించే చిన్న వాగును తమ కుటుంబం వ్యవసాయ అవసరాల కోసం తండ్రి కాలం నుంచి వినియోగించుకుంటోందని తెలిపారు. అయితే ఐదేళ్ల క్రితం టేకులపల్లి మండలం లక్ష్మీ తండాకు చెందిన భూక్యా మంగీలాల్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు సదరు వాగును ఆక్రమించడంతో పాటు, వాగుకు ఇరువైపులా ఉన్న తమ భూమిలో కొంత భాగాన్ని తవ్వి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై విచారణ జరిపి ఆక్రమణలను తొలగించి తమ భూమిని తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతిని పరిశీలించిన కలెక్టర్ తగిన చర్యల నిమిత్తం ఈ-సెక్షన్ సూపరింటెండెంట్‌కు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ చిట్టీల పేరుతో రూ.55.33 లక్షల మోసం

## ముగ్గురు అరెస్ట్

ఈ ఘటనపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 188/2026 కింద కేసు నమోదు కాగా, నమ్మదగిన సమాచారం మేరకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ముగ్గురు నిందితులను త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద చిట్టీల లావాదేవీల వివరాలు నమోదు చేసిన ఐదు బుక్స్‌ను స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసిన ముగ్గురిని న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు.ప్రజలు అధిక లాభాలు వస్తాయనే ఆశతో అనధికారిక ప్రైవేట్ చిట్టీలలో చేరి తమ కష్టార్జితాన్ని కోల్పోవద్దని డీఎస్పీ సూచించారు. చిట్టీలలో చేరే ముందు నిర్వాహకుల చట్టబద్ధత, అనుమతులను పరిశీలించాలని, సరైన రసీదులు, రికార్డులు లేకుండా నగదు చెల్లించవద్దని విజ్ఞప్తి చేశారు. చట్టవిరుద్ధంగా చిట్టీలు నిర్వహిస్తూ ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభినందించారు. ప్రజలను ఆర్థిక మోసాల నుంచి రక్షించేందుకు నిరంతరం నిఘా కొనసాగించాలని అధికారులకు సూచించారు.

# టేకులపల్లి మోడల్ స్కూల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు

## ప్రిన్సిపల్ రూపస్ వెల్లడి



**పెనుబల్లి, నవంబర్ 9(జనంసాక్షి)**

పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్ లో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన లైబ్రేరియన్, కంప్యూటర్ టీచర్, ఆర్ట్ టీచర్,యోగా టీచర్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్టు ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ టి బి రూపస్ ఒక ప్రకటన లొ తెలిపారు.జిల్లా విద్యాశాఖ అనుమతుల మేరకు పై ఉద్యోగాల కొరకు అప్లై చేసుకున్న అభ్యర్థులు తమ అప్లికేషన్లు మోడల్ స్కూల్ లొ అందజేయాలని తెలిపారు. డిగ్రీ స్థాయిలో లైబ్రరీ సైన్స్ చదివిన అభ్యర్థులు లైబ్రేరియన్ పోస్టుకు, బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ తోపాటు యోగా స్పెషలైజేషన్ యోగా సర్టిఫికెట్ కలిగిన వాళ్లు యోగా టీచర్ కు,డిగ్రీ స్థాయిలో కంప్యూటర్ అప్లికేషన్ చదివిన వాళ్ళు కంప్యూటర్ టీచర్ కు,డిగ్రీ స్థాయిలో ఫైన్ ఆర్ట్స్ చదివిన వాళ్లు ఆర్ట్ టీచర్ కు అప్లై చేసుకోవాలని నిబంధనలు రూపొందించడం జరిగిందని తెలియజేశారు . ఆ నిబంధనలకు తగినట్లు నోటిఫికేషన్ చూసుకొని అభ్యర్థులు తమ దరఖాస్తులు మోడల్ స్కూల్ లొ అందచేయాలని ప్రిన్సిపల్ తెలియజేశారు. మరిన్ని వివరాలకు జిల్లా విద్యాశాఖ ఇచ్చిన నోటిఫికేషన్ పరిశీలించాలని కోరారు. ఈనెల 9,10,11 తేదీలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్క్రూటీనీ చేస్తారని తెలిపారు,ఆ తరువాత ఎంపిక చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ కూడా ఉంటుందని తెలియజేశారు. ఇంటర్వ్యూ తేదీలను తర్వాత ఖరారు చేస్తారని తెలిపారు . కావున అభ్యర్థులు నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసారు . ఆసక్తి గల అభ్యర్థుల కొరకు నోటిఫికేషన్లు దానిలోని వివరాలను మోడల్ స్కూల్ నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని తెలిపారు.

# తిమ్మక్కపేటలో ఘనంగా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం : కాంగ్రెస్ నాయకులు



**తిరుమలాయపాలెం, నవంబర్ 8,(జనంసాక్షి) :**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామంలో కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వివిధ కుటుంబాల ఇళ్లలో దీపావళి పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని, సరికొత్త వెలుగులను నింపుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల్లో పండుగ వాతావరణాన్ని మరింత ఆనందదాయకంగా మార్చడంతో పాటు, ప్రభుత్వం ప్రజలతో మమేకమై పండుగల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవడం ద్వారా గ్రామంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ కన్వీనర్ చావా శివరామకృష్ణ, ఎంపీడీవో షేక్ శిలా సాహెబ్ హౌసింగ్ ఏఈ మిధున్ గ్రామ సర్పంచ్ రేపాకుల సుభద్ర శివలింగం ఉపసర్పంచ్ పిచ్చయ్య, చుంచు కోటయ్య సిరి గద్దె ఉపేందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి"

## సంబరాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్



పెనుబల్లి నవంబర్ 9 (జనం సాక్షి )

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం రాత్రిపెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో నిర్వహించిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొని, వారి కుటుంబాలతో పండుగ ఆనందాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గూడూరు మాధవరెడ్డి, బుక్కా కృష్ణవేణి, అన్నపురెడ్డి శ్రీనివాస్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలి

బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం, కళ్యాణలక్ష్మి, ఒంటరి మహిళలకు ఆర్థిక ప్రోత్సాహకాలు, కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ స్టోర్ల ఏర్పాటుకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇవే కాకుండా గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, ఉన్నత విద్య అభ్యసించేందుకు ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తదితర అంశాలపై దరఖాస్తులు సమర్పించారు. గిరిజన దర్బార్‌లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ప్రత్యేక రిజిస్టర్‌లో భద్రపరుస్తున్నట్లు పీవో తెలిపారు. అర్హతలను పరిశీలించి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, ఎఫ్ఆర్ఓ, కొండరెడ్ల విభాగం అధికారి భూక్య గన్యా, ఎల్‌టీఆర్ డీటీ మనిధర్, హౌసింగ్ ఏఈ హేమంత్, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూయ, హెచ్‌ఈఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకరవాయిలో ఘనంగా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు

## కట్కూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాల్లో పండుగ వేడుకలు

**తిరుమలాయపాలెం నవంబర్ 9 (జనంసాక్షి)**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని వివిధ కుటుంబాల ఇళ్లలో దీపావళి పండుగ సంబరాలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి నాయకులు, ప్రజాప్రతినిధులు దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇళ్లను దీపాలతో అలంకరించి, దీపాలు వెలిగించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్లలో వెలుగులు నింపడంతో పాటు ప్రతి పేద కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, పండుగ సంతోషాలను పంచుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు కట్కూరి జ్యోత్న్న, మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ, గుండాల మహేష్, నల్లగట్టు సునీత. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్, సభ్యులు: గుండాల లింగయ్య, కొత్తపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి మల్లయ్య, గుండెబోయిన శ్రీశైలం, నల్లగట్టు గురవమ్మ.
వార్డు సభ్యులు: కొత్తపల్లి ఉష రవి, ధర్మపురి భవాని మల్సూర్, ధర్మపురి నాగరాజు, అన్నం రజిత రమణారెడ్డి, కొత్తపల్లి వసంత రవి. కాంగ్రెస్ యువజన నాయకులు: దామెర్ల కృష్ణ, బండారి గంగరాజు, కొత్తపల్లి సురేష్, నల్లగట్టు మల్సూర్, నల్లగట్టు ప్రభాకర్, నల్లగట్టు నగేష్, కొత్తపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు





# భగవద్గీత వ్యాసరచన పోటీల్లో రెజోనెన్స్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం కార్పొరేషన్, (జనంసాక్షి):**
విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత వ్యాసరచన పోటీల్లో శ్రీనివాస నగర్‌లోని 'రెజోనెన్స్ ది స్కూల్' విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగం నుంచి తపస్వి, ఎ. లాస్య లహరి, ఎల్. నిత్యశ్రీ ప్రతిభ కనబరచగా, జూనియర్స్ విభాగం నుంచి తీర్థశ్రీ, సాయి ఊహ శ్రీ, అమూల్య విజేతలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమ మాట్లాడుతూ.. విద్యార్థులు భగవద్గీతలోని నైతిక విలువలను అర్థం చేసుకుని నిత్య జీవితంలో ఆచరించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక, సాంస్కృతిక పోటీల్లో పాల్గొంటూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విజేతలకు అభినందనలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయానికి రూ.35 వేల విలువ గల మైక్ సెట్ వితరణ

**ఎర్రుపాలెం, నవంబర్ 9 (జనంసాక్షి):**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయానికి బుచ్చిరెడ్డిపాలెం గ్రామ చెందిన మంద శ్రీనివాసరావు శ్రీదేవి దంపతులు రూ.35 వేల రూపాయలు విలువ గల మైక్ సెట్ ను ఆలయ అర్చకులు, బ్రహ్మశ్రీ కాశావఝుల నరసింహమూర్తి చేతులు మీదుగా ఆలయ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్దమల్ల రామ్మోహన్ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా దాతను పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ దుర్గ మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి మైక్ సెట్ వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. రేపు తెల్లవారుజామున నుండి కార్తీక మాసం ప్రారంభమవుతుందని, కట్లేరులో నీరు పుష్కలంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పై విచారణ చేపట్టాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన రాజారం బి ఆర్ ఎస్ నాయకులు

### ప్రజావాణి లో పిర్యాదు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్..

### ఎంక్వైరీ చేయాలని ఎంపిడిఓ కి నోట్..

**తిరుమలాయపాలెం నవంబర్ 9 (జనంసాక్షి)**
తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో నిరుపేదలకు కాకుండా అనర్హులకు, ఆర్థికంగా బలంగా ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని ఆరోపిస్తూ ఈ రోజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ని కలిసి పిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు. నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఎంపిడిఓకి ఎంక్వైరీ చేయాలని నోట్ పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, వార్డు మెంబర్ బాణాల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీరంగం సతీష్ కుమార్, సామ రవీందర్ రెడ్డి, రంగాపురం రవి, మెట్టు సురేష్, మందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దాడికి గురైన వ్యక్తికే పోలీసుల అదుపు.. సుద్దవాగు తండాలో ఉద్రిక్తత!

### ✸పోలీస్ స్టేషన్ ఎదుట గ్రామస్తుల ధర్నా

### దాడికి గురైన వ్యక్తినే అదుపులోకి

### ✸తీసుకున్నారంటూ ఆగ్రహం

**తిరుమలాయపాలెం, నవంబర్ 7, (జనంసాక్షి):**
తిరుమలాయపాలెం మండలం సుద్దవాగు తండాలో దాడి ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి చెందిన బానోతు మోహన్ ఇంట్లోకి శుక్రవారం తెల్లవారుజామున చొరబడిన కొందరు వ్యక్తులు మోహన్‌తో పాటు ఆయన భార్యపై దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, దాడికి గురైన మోహన్ నే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న గ్రామస్తులు, మోహన్‌ను విడుదల చేయాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాజకీయ పలుకుబడితో దాడులకు పాల్పడితే సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, బానోతు మోహన్, బానోతు వెంకన్న, బానోతు రమేష్, బానోతు పాచ్చనాయక్, బానోతు దేశీయ మల్లికార్జున్, బానోతు తార, బానోతు గంగ, బానోతు సరోజి, ధరావత్ లీల, బానోతు వినోద, బానోతు బుజ్జి, బానోతు శ్రీదేవి, పూలమ్మ, బానోతు లలిత తో పాటు గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీలో విజేతగా భద్రాచలం జట్టు

## డోర్నకల్‌కు రన్నరప్, భద్రాచలం సీఆర్‌పీఎఫ్ జట్టుకు తృతీయ స్థానం

**భద్రాచలం నవంబరు 09 (జనంసాక్షి)**
భద్రాచలం ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆదివారం ఉత్సాహభరితంగా ముగిసింది. హోరాహోరీగా సాగిన తుది పోరులో భద్రాచలం జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. డోర్నకల్ జట్టు ద్వితీయ స్థానం, భద్రాచలం సీఆర్‌పీఎఫ్ జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విజేత, రన్నరప్, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు కప్‌లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలపైనా ప్రత్యేక ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం అలవడతాయని పేర్కొన్నారు. జట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు, సమన్వయం, స్నేహభావం పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమకు ఇష్టమైన క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం ప్రాంతంలో క్రీడలకు మంచి ఆదరణ ఉందని, స్థానిక యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహించాలని నిర్వాహకులకు సూచించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఫుట్‌బాల్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నేరడలో విద్యుత్ స్తంభాల పనులు ప్రారంభం

**చింతకాని , నవంబర్ 09 (జనంసాక్షి)**

నేరద గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాల పనులు ప్రారంభం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ తెలిపారు. సోమవారం ఆయన కొబ్బరికాయ కొట్టి స్తంభాల ఏర్పాట్లు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఏఈ చావా శ్రీధర్ కు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో గ్రామాలన్నీ విద్యుత్ కాంతులతో విరజిల్లుతో ఉన్నాయని దీనికి గ్రామ ప్రజలందరూ తరపున సర్పంచ్ నేతాజీ ఉప ముఖ్యమంత్రి పార్టీ విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంకెన నాగేశ్వర్ రావు, బీఎల్ఏ షేక్ హసీనా మాజీ ఎంపీటీసీ పెరిక గోవిందరావు చెవుల తిరుపతి రావు, రాగం లింగబాబు, గోగుల ఆది, కోట నగేష్, గుజ్జర్లపూడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాలనీలో ఘనంగా దీపావళి వేడుకలు

**పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు భూక్యా అశోక్**



**ఖమ్మం, (జనంసాక్షి):**

నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ కాలనీలో దీపావళి పండుగ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకుడు భూక్యా అశోక్ స్థానిక డివిజన్ యువతతో కలిసి పాల్గొని కాలనీవాసుల మధ్య పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ కాలనీ ప్రజలతో పాటు 8వ డివిజన్ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ.. దీపావళి దివ్య కాంతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అదేవిధంగా టపాసులు కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు దగ్గరుండి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు, స్థానిక ప్రముఖులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేష్‌కు ఘన సన్మానం

**ఖమ్మం, (జనంసాక్షి):**

తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మల్లవరపు రాజేష్‌ను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి, మంత్రి పీఏ కె. రాఘవరావు పాల్గొని రాజేష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేష్ ఉద్యోగ రంగంలో మరిన్ని ఉన్నత పదోన్నతులు పొందాలని, ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, అనిల్ కుమార్, అప్పారావు, బొడ్డు శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గృహనిర్మాణాల పురోగతిలో బూర్గంపహాడ్‌కు జిల్లా ప్రథమస్థానం

**హౌసింగ్ ఏఈ ఉదయకిరణ్‌ను ప్రత్యేకంగా సత్కరించిన ఎమ్మెల్యే పాయం**

**బూర్గంపహాడ్ నవంబర్ 09 (జనంసాక్షి)**

జిల్లాలో ప్రభుత్వ గృహనిర్మాణాల పురోగతిలో బూర్గంపహాడ్ మండలం ప్రథమస్థానంలో నిలిచింది. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించిన మండల హౌసింగ్ ఏఈ ఉదయకిరణ్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. మండలానికి మంజూరైన 675 ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించగా, ఇప్పటివరకు 450 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. గృహనిర్మాణాల పనుల్లో చురుకైన పాత్ర పోషించి జిల్లాలో మండలాన్ని ప్రథమస్థానంలో నిలిపినందుకు ఏఈ ఉదయకిరణ్‌కు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో ప్రథమస్థానం సాధించడం మండలానికి గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వారాల వేణు, సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, భజన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.అండ్.బి.బీటీ రోడ్, అనుకొని విద్యుత్ స్తంభాలు

## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు

**ఎర్రుపాలెం,నవంబర్ 9 (జనంసాక్షి):**

ఎర్రుపాలెం నుండి రేమడిచర్ల వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ లో బీటీ రోడ్డు కు కానుకొని రైల్వే వాళ్ళ పనుల నిమిత్తం రోడ్డు సమీపంలో పొలంలో నివాస ముంటున్న వర్కర్ల కోసం కరెంటు సప్లై ఇచ్చేందుకు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేశారు.దీనికి ఆర్ అండ్ బి టి రోడ్డు పక్కన మార్జిన్ స్థలంలో ప్రయాణికులకు వాహనదారులకు వెళ్లడానికి సైడ్ మార్జిన్ కి దూరంగా సింగిల్ రోడ్డుకు సుమారు 25 అడుగులు డబల్ రోడ్డుకు 45 అడుగులు కనీస దూరం పాటిస్తూ వాహనదారులకు ఇబ్బంది లేకుండా మార్జిన్ స్థలంలో వేసుకోవాల్సిన స్తంభాల్ని ఎర్రుపాలెం విద్యుత్ ఏ.ఈ, కాంట్రాక్టర్ తో కుమ్మక్కై బీటీ రోడ్డు కానుకొని స్తంభాలను ఏర్పాటు చేశారు.ఈ ఆర్ అండ్ బి రోడ్ లో ఎర్రుపాలెం నుండి రేమిడిచర్ల మీదుగా విజయ వాడ వైపు వచ్చి వెళ్లే వాహనదారుల కు ప్రమాదంగా ఉంది అసలే సింగిల్ ఆర్ అండ్ బి రోడ్డు నిత్యం రద్దీగా ఉండే రోడ్డు కావడంతో ఎదురుగా వాహనం వస్తే మార్జన్లో తప్పుకునేందుకు ఫుట్ ఫాత్ మార్జిన్ లేకుండా బీటీ రోడ్డు ఆనుకొని కరెంటు స్తంభాల వేయడంతో ప్రమాదాల గురవుతూ ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. త్వరలో ఈ రోడ్డుకు ఎర్రుపాలెం నుండి కొత్తపాలెం వరకు 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డబల్ రోడ్డును మధిర ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయడం జరిగింది.త్వరలో శంకుస్థాపన చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గతంలో సబ్ స్టేషన్లు కొరతతో కరెంటు కరెంటు సమస్యలు కరెంటు కోతల ఇబ్బందులు ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలకు కరెంటు సమస్యలు లేకుండా అన్ని గ్రామాలకు కోట్ల రూపాయలు నిధులు విద్యుత్ సరఫరా కోసం సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసి కరెంటు సమస్యలు లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ముఖ్య ఉద్దేశంతో డిప్యూటీ సీఎం అహర్నిశలు శ్రమిస్తూ పాటుపడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.దీనికి విద్యుత్ అధికారులు పరిమిషన్లు ఎలా ఇచ్చారు.అని వాహనదారులు ప్రయాణికులు పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే విద్యుత్ అధికారుల చేతివాటంతోనే ఇదంతా జరిగిందని వాహనదారులు ప్రయాణికులు వాపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాహనదారులకు ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా మార్జిన్ ఫుట్ పాత్ స్థలంలో ఆటంకం లేకుండా మార్జిన్ స్థలంలో దూరంగా కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రజలకు ప్రయాణికులకు రవాణా రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రమాదాలు జరగకుండ చూడాలని వాహనదారులు ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో ఎర్రుపాలెం నుండి రేమిడిచర్ల వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పక్కన వైన్ షాపు నడిపారు. ఈ సింగల్ ఫేస్ ప్రస్తుతం ఈ వైన్ షాప్ ఎరుపాలెం కి మార్చబడింది.ప్రస్తుతానికి ఈ వైన్ షాపు స్థలంలో గతంలో ఏర్పాటుచేసిన సింగల్ ఫేస్ ఈ ట్రాన్స్ఫారం నుండి ఇటీవల అమరావతి లైన్ రైల్వే పనుల కొరకు తాత్కాలికంగా పనిచేస్తున్న కూలీల షెల్టర్ కు సుమారు కిలోమీటర్ దూరంలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన పొలంలో ఉన్న ఈ సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం నుండి విద్యుత్తు కనెక్షన్ కొరకు సింగిల్ బీటీ రోడ్డు అనుకొని స్తంభాలు ఏర్పాటుచేసి విద్యుత్ కనెక్షన్ ను ఏర్పాటు చేశారు.ఒక గ్రామ పంచాయతీలో ఒక మీటర్ ఇవ్వాలంటే ఎన్నో నిబంధనలు అడుగుతున్న విద్యుత్తు అధికారులు నిబంధనను విరుద్ధంగా ఎక్కడో కిలోమీటర్ దూరంలో ఉన్న ట్రాన్స్ఫారం నుండి తాత్కాలికంగా రైల్వే వర్క్ కోసం వచ్చిన కూలీల షల్టర్ కు విద్యుత్ కనెక్షన్ ఎలా ఇస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.దీనికి విద్యుత్ అధికారుల చేతివాటంతో జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే ఇదే ట్రాన్స్ఫారం పరిధిలో గతంలో వైన్ షాప్ కి ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ మీటర్ కు 2 వేల,50 రూపాయలు విద్యుత్ బిల్లు రాగా, ఓ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వినియోగదారుడు వద్దకు వచ్చి 18 వేల నుండి 25 వేల రూపాయలు డిమాండ్ చేస్తూ మంతనాలు నడిపినట్టు వినియోగదారుడు తెలిపాడు.నేను చెప్పిన ఈ అమౌంట్ చెల్లిస్తే క్లియరెన్స్ బిల్లు ఇస్తానని చెప్పడం జరిగింది.సదరు





విద్యుత్తు వినియోగదారుడు అనుమానం తో గతంలో వైన్ షాప్ నిర్వహణలో ఉన్నప్పుడు 2000 నుంచి 3000 రూపాయలు లోపు మాత్రమే మాకు విద్యుత్ బిల్లు వచ్చేది ఇప్పుడు విద్యుత్తు వాడకం లేనప్పుడు అంత ఎందుకు వస్తుందని వినియోగదారుడు అనుమానం వచ్చి ప్రశ్నించి ఉన్నతాధికారులకు తెలిపి అసలు విషయాన్ని తెలుసుకొని విద్యుత్ బిల్లు చెల్లిస్తానని చెప్పడంతో సదరు ఎర్రుపాలెం విద్యుత్ అధికారి అసలు విషయం బయటపడింది.అని తెలుసుకొని సదరు వినియోగదారుడుతో మంతనాలు నడిపి అసలు బిల్లు చెల్లించమని చెప్పారు. ఇలాంటి ఎంతోమంది తెలియని అమాయక వినియోగదారుల వద్ద ప్రైవేట్ ఎలక్ట్రిషన్ దళారులతో నడిపిస్తూ ఎర్రుపాలెం విద్యుత్తు ఏ.ఈ ఇలాంటి అక్రమాలకు ఎన్నో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ విద్యుత్ కనెక్షన్ ఇస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అక్రమ వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని అర్హత కలిగిన విద్యుత్ వినియోగదారులకు న్యాయం చేయాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

# అదనపు కట్నం వేధింపులు

## భర్త, అత్త, ఆడపడుచుపై కేసు నమోదు

**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 09, (జనంసాక్షి):**

పెళ్లి సమయంలో ఇచ్చినట్లే అదనంగా మరో రూ.3 లక్షలు తేవాలంటూ భర్త, అత్త, ఆడపడుచు తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని గోపి శ్యామల అనే వివాహిత పాల్వంచ రూరల్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చెలక గ్రామానికి చెందిన గోపి నవీన్‌తో, ఉల్వనూర్ గ్రామానికి చెందిన గోపి శ్యామలకు 2021 మార్చి 23న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.5 లక్షల నగదు, 3 తులాల బంగారంతో పాటు గృహోపకరణాలను కట్నంగా సమర్పించారు.అయితే, వివాహం జరిగిన కొన్ని రోజులకే అదనపు కట్నం తేవాలంటూ భర్త నవీన్, అత్త గోపి లక్ష్మి, ఆడపడుచు దాక్షి నాగమణి వేధింపులు ప్రారంభించారు. మద్యం తాగి వచ్చి భర్త అనుమానిస్తూ కొట్టేవాడని, పెద్దల సమక్షంలో పంచాయతీలు నిర్వహించి సర్దిచెప్పినా వారి తీరులో మార్పు రాలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.వీరికి ముగ్గురు పిల్లలు (ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె) ఉన్నారు. గత నెల అక్టోబర్ 30న అదనపు కట్నం కోసం మరోమారు తనను తీవ్రంగా కొట్టి, తిట్టి ఇంటి నుంచి గెంటేశారని శ్యామల సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ అలాగే కేసు నమోదు చేశామని తెలిపారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపాలిటీలోని అన్ని వార్డుల సమగ్రాభివృద్ధే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది,రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 17వ వార్డు భగత్‌సింగ్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ఇప్పటి వరకు సూర్యాపేటలో 1000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని వార్డుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.సూర్యాపేట రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మరిన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సూర్యాపేట అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ ఖైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, నాయకులు రేగటి సైదులు, రాజేష్, వీరయ్య, మాల్సూర్, కుంచం రాజు, సైదులు, కృష్ణ, జానీ, సైదాచారి, వార్డు ఆఫీసర్ నాగార్జున,మహేష్, లలిత, శాంత, సింధుజ తదితరులు పాల్గొన్నారు.




## బాస్కెట్ బాల్ పోటీలకు తేజ విద్యాలయ విద్యార్థుల ఎంపిక

**కోదాడ,( జనంసాక్షి):**
సోమవారం ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు కోదాడ లోని సి సి రెడ్డి కాన్వెంట్ పాఠశాలలో జరిగాయి. తేజ విద్యాలయ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని 5 గురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జూనియర్ విభాగంలో బెర్టినా, దివిజ , రేత్విక సీనియర్ విభాగంలో రేఖ శ్రీ దీక్షితలు రాష్ట్రస్థాయి కి అర్హత పొందారు.ఈ సందర్భంగా విద్యార్థులను తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయురాలు తిరుమల మరియు ఇతర అధ్యాపకులు అభినందించారు.



## ప్రజా దివాస్ లో బాధితునుండి పిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం టౌన్ నవంబర్ (9) జనంసాక్షి.**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించతున్న.గ్రీవెన్స్ డే (ప్రజా,దివాస్) కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలువురి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి వారి సమస్య లు అడిగి తెలుసుకొన్నారు ఈ సందర్భంగా బూ వివాదాలు.కుటుంబ.వ్యక్తిగతఆర్థిక సమస్యల తో పాటు బార్య భర్తల సమస్య ల తో.వచ్చిన బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి సస్యలనుఅడిగి సంబధిత అధికారులతో మాట్లాడి చట్ట. పరిధిలో సమస్య లను పరిష్కార.చూపాలని పోలీస్ అధికారులను.సూచించారు.ప్రతి పిర్యాదు. క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలచుడ లని పోలీస్ అధికారులను ఆదేశించారు కుటుంబ సమస్యలు ఆర్థిక లావాదేవీలు.భూమి.తగాదాల విషయంలో పిర్యాదు ల స్వభావాన్ని బట్టి చట్ట ప్రకారం స్పందించిలనిప్రజల సమస్య ల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా.బాధ్యతాయుతంగా ఇవిధులు నిర్వహించాలని. సూచించారు పోలీస్ శాఖ పై ప్రజలకు విశ్వాసం.కలిగేలా పనిచేయాలన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### నేరడ గ్రామసభలో సర్పంచ్ దూసరి నేతాజీ..

**చింతకాని , నవంబర్ 09 (జనంసాక్షి)**
ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ కోరారు. సోమవారం నేరడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలు ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పథకాలను తీసుకువచ్చి తమకు అందిస్తున్నారని జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి ప్రతి ఒక్కరు సద్వినియో చేసుకోవాలని, ముఖ్యంగా మహిళలకు ఇందిరా డైరీ ద్వారా ప్రతి సభ్యురాలికి రెండు గేదెలు ప్రభుత్వం ద్వారా అందించడం జరిగిందని గ్రామాలలో ఇప్పటికే చాలామంది లబ్ధిదారులకు గేదలు వచ్చాయని వాటిని పాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు ఇలా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు అందించడంలో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్ ఉపసర్పంచ్ కోట బాలేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, చెవుల తిరుపతిరావు, రాగం లింగరాజు కాట్రాల మహేష్, గోగుల ఆదినారాయణ అంగన్వాడీలు ఆశా వర్కర్ లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమ దంత వైద్యశాల డాక్టర్ సమ అన్నారు.సమ దంత వైద్యశాల 11వ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు.దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పేదలకు అందుబాటులో దంత వైద్యాన్ని ఉంచాలని ఆలోచనతో తమ ఆసుపత్రి ప్రతి వార్షికోత్సవం రోజున రెండు రోజులపాటు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేటలోనే కాకుండా వివిధ ప్రాంతాల్లో తమ బ్రాంచీలు ఉన్నాయని తెలిపారు.దంత సమస్యలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నేడు కూడా నిర్వహించే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



## కార్తీక మాసంలో ఆకాశ దీపానికి విశిష్ట స్థానం

**సూర్యాపేట (జనంసాక్షి):**
కార్తీక మాసంలో ఆకాశ దీపానికి విశిష్ట స్థానం ఉందని జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అన్నారు.కార్తీక మాసపు మొదటి సోమవారంను పురస్కరించుకొని ఆ దేవాలయంలో ఆకాశ దీపాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహరుల అనుగ్రహం కోసం దీపారాధన చేస్తారని తెలిపారు.కార్తీక మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం భక్తులు పవిత్రమైన ఆచారంగా భావిస్తారని అన్నారు.దీపం వెలిగించడం అంటే కేవలం జ్వాలను వెలిగించడం మాత్రమే కాదని మన జీవితాల్లో భక్తి,జ్ఞానం, మానవత్వం అనే వెలుగులను నింపుకోవడం అదే ఆకాశ దీపం అందించే గొప్ప ఆధ్యాత్మిక సందేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోషిమాత దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కార్తీక మాస పూజల నిర్వాహక సభ్యులు గోపారపు రాజు , స్వరూపరాణి,దేవాలయ అర్చకులు అశోక్ మిశ్రా,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో రెండు ఫిర్యాదుల స్వీకరణ

**పలిగొండ, నవంబర్ 9 (జనంసాక్షి)**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి తెలిపారు. అనంతరం అక్కంపల్లి, ఎడుల్లగూడెం, ప్రొద్దటూరు, టేకులసోమారం, దాసిరెడ్డిగూడెం గ్రామాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. నిబంధనలు, నాణ్యతా ప్రమాణాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీల్లో రికార్డులు, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.






## రైతు మహాసభల విజయానికి మర్రిగూడలో బైక్ ర్యాలీ!

### నవంబర్ 15న నల్లగొండ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని పిలుపు



**మర్రిగూడ, నవంబర్ 9 (జనంసాక్షి)**

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభల సందర్భంగా నిర్వహించే రైతు బహిరంగ సభకు మండలం నుంచి రైతులు, కార్మికులు, కర్షకులు, శ్రామిక మహిళలు, ఉద్యోగులు, యువత అధిక సంఖ్యలో తరలిరావాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతాంగం ఐక్యంగా పోరాడాలని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని, రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, భూభారతి చట్టంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, ఇనాం భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

నవంబర్ 15న నల్లగొండలో జరిగే భారీ రైతు బహిరంగ సభకు మర్రిగూడ మండలం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

**ర్యాలీలో పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకుడు సల్పోజ్ రామలింగాచారి, దామెర లక్ష్మి, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు రామావత్ రాజు నాయక్, మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ నాయకుడు గ్యార కాశయ్య, కొమ్ము వెంకటయ్య, మాడుగుల శ్రీను, ఊరుపక్క లింగయ్య, భూతరాజు వెంకటయ్య, మైలారం నరసింహ, సిల్వర్ మహేష్, చాపల రవి, ఒట్టిపెల్లి సాయికుమార్, చెక్క పెంటయ్య, పోతరాజు కృష్ణయ్య, ఊరుపక్క అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అరెస్టులతో వికలాంగుల ఉద్యమాలను అణచలేరు

### ● ప్రభుత్వ బెదిరింపులకు భయపడం ● బివిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్

**చిలుకూరు, నవంబర్ 09 (జనంసాక్షి):**

సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటన నేపథ్యంలో వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న బివిహెచ్ పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్‌ను పోలీసులు ఆదివారం అర్ధరాత్రి నిర్బంధించి చిలుకూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గిద్దె రాజేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరడం నేరమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వికలాంగుల నెలవారీ పింఛన్‌ను రూ.6,000కు పెంచాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రతి జిల్లాలో కనీసం 5,000 బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్ధరాత్రి అరెస్టులు, పోలీసుల నిర్బంధాలతో వికలాంగుల హక్కుల ఉద్యమాలను అణచివేయలేరని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ బెదిరింపులకు, పోలీసు నిర్బంధాలకు భయపడేది లేదని, వికలాంగుల హక్కుల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని, కొడంగల్ నుంచే వికలాంగుల ఉద్యమ సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. ఈ నిర్బంధంలో చిలుకూరు మండల అధ్యక్షుడు కట్టెకోల ఎల్లయ్య గౌడ్,



జిల్లా సీనియర్ నాయకుడు తమ్మనబోయిన చిన్న వీరయ్య, జిల్లా నాయకుడు తమరుష పవన్ కుమార్, ఆచార్యులు, మండల నాయకుడు కీత సీతయ్య తదితరులు ఉన్నారు. అరెస్టయిన నాయకులకు సూర్యాపేట జిల్లా స్పేరో ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి శివకృష్ణ మద్దతు తెలిపారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మార్వో సరోజ పావని

**మాడుగుల పల్లి నవంబర్ 9 (జనంసాక్షి ):**



మాడుగులపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం 16 మంది అర్హులైన లబ్ధిదారులకు తహసీల్దార్ సరోజ పావని కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. చెరువుపల్లి, దాచారం, ఇందుగుల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేస్తూ, పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఈ పథకం కొండంత అండగా నిలుస్తోందని ఆమె తెలిపారు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వడ్డే సైది రెడ్డి, సర్పంచులు ఆరూరి నరేష్, బెల్లీ జానయ్య, డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు, జిపిఓ ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, మునుగోటి యాదయ్య తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గొల్కెపెల్లి రాములు మృతదేహానికి నివాళులర్పించిన సర్పంచ్

**రామన్నపేట, నవంబర్ 9 (జనంసాక్షి):**

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్కెపెల్లి రాములు ఆకస్మిక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ సోమవారం రాములు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ సభ్యులు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,మాజీ సర్పంచ్ కాటేపల్లి సిద్దమ్మ యాదయ్య,ఈర్లపల్లి మల్లయ్య, మందడి విద్యాసాగర్ రెడ్డి, సింగణబోయిన జంగయ్య,గర్ధాస్ కరుణాకర్, సింగణబోయిన మల్లేశం,మాజీ వార్డ్ సభ్యుడు నిమ్మగడ్డ పద్మారావ్,ఈర్లపల్లి రమేష్,గొల్లపల్లి యాదయ్య,నక్క వెంకటేష్,పాలసంఘము డైరెక్టర్ గర్ధాస్ వెంకటేష్,మంటి బిక్షపతి,బొల్ల నర్సింహా, చిన్నపాక సురేష్,మంటి బాబు,భువనగిరి మధు, వెలిమినేటి నరేష్,గర్ధాస్ సాయి,గడ్డం సాయి, గర్ధాస్ శ్రీకాంత్,పుట్టల సాయికుమార్, గర్ధాస్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్‌లో కుల వివక్షతో వార్డు అభివృద్ధికి అడ్డంకులు!

### ● బిజెపి ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్ ఆగ్రహం
### ● జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన 18వ వార్డు కౌన్సిలర్
### ●ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్
### ●100 పడకల ఆసుపత్రిని తక్షణమే అందుబాటులోకి తేవాలని విన్నపం

**చౌటుప్పల్ నవంబర్ 09 (జనంసాక్షి)**

చౌటుప్పల్ మున్సిపాలిటీలో అధికార పక్షం, మున్సిపల్ అధికారులు కుల వివక్షకు పాల్పడుతూ వెనుకబడిన వార్డుల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని చౌటుప్పల్ మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్,18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ తీవ్రంగా ఆరోపించారు. సోమవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి,తన వార్డు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు, మున్సిపల్ అధికారుల వివక్షాపూరిత వైఖరిపై ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బుడ్డ సురేష్ మాట్లాడుతూ, తాను గిరిజన సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధిని అయినందున తనపై కుల వివక్ష చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 8 నెలలుగా 18వ వార్డుకు సంబంధించిన ఏ ఒక్క అభివృద్ధి పనిని ముందుకు సాగనివ్వడం లేదని, 6నెలల క్రితం తాను ప్రతిపాదించిన పనులను కూడా అధికారులు తొక్కిపెట్టారని మండిపడ్డారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలో జరిగిన రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తీవ్ర అక్రమాలకు నిలయంగా మారిందని సురేష్ ఆరోపించారు. స్థానిక కౌన్సిలర్ అయిన తనకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులను పెట్టుకుని లబ్ధిదారులను ఎంపిక చేయడంపై ఆయన కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగేలా ఈ ఎంపిక ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలని,18వ వార్డుకు అదనపు ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**వార్డులో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి:**

18వ వార్డులో సుమారు 1000 మందికి పైగా గిరిజనులు, 12 వేల మందికి పైగా ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని, రత్ననగర్, హనుమాన్ నగర్ వంటి ప్రాంతాల్లో ప్రజలు కనీస త్రాగునీటి వసతి లేక అల్లాడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, తక్షణమే వార్డులో 300 మీటర్ల త్రాగునీటి పైప్‌లైన్ నిర్మించాలని కోరారు. అలాగే 500 మంది జనాభా ఉన్న బుడగజంగాల కాలనీలో సురక్షిత నీటి కొరకు వాటర్ ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేయాలన్నారు. వార్డులో నిరుపేద



గిరిజనుల ఉపాధి కొరకు ఎస్టీ కార్పొరేషన్ లోన్లు ఇప్పించాలని, సుల్తాన్ సుదర్శన్ ఇండ్ల నుండి బెస్త నరసమ్మ ఇండ్ల వరకు మరియు తూర్పాటి కలమ్మ ఇండ్ల నుండి సాయిలు ఇండ్ల వరకు అత్యవసరంగా 200 మీటర్ల సీసీ రోడ్లను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

**100 పడకల ఆసుపత్రిని ప్రారంభించాలి:**

చౌటుప్పల్ కేంద్రంలో ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన వైద్యులు, సిబ్బందిని తక్షణమే నియామకం చేయాలని ఈ సందర్భంగా అధికారులను కోరినట్లు సురేష్ వెల్లడించారు. వెనుకబడిన సామాజిక వర్గాల హక్కుల కోసం, వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



## దోరేపల్లి ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన
# బిజెపి రాష్ట్ర నాయకులు

**కనగల్లు, నవంబర్ 9 (జనంసాక్షి)**

వాతావరణంలో మార్పులు ఏర్పడుతున్న క్రమంలో ఐకెపి కేంద్రాల్లో కొనుగోలుకు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని తూకం వేసి గోదాములోకి వెంటనే తరలించాలని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం దోరేపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు లారీల తోపాటు హమాలీల కొరత రాకుండాఅధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లాబిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న, యానాల కరుణాకర్ రెడ్డి, గుండా నవీన్ రెడ్డి, తీరం దాస్ కనకయ్య, జిల్లా శేఖర్, మాధగోని ఏడుకొండలు, ఏమి రెడ్డి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతనకల్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నూతనకల్ నవంబర్ 8( జనంసాక్షి)**

తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం నూతనకల్ మండల కేంద్రములో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ప్రజల ఆకాంక్షలను నేరవేరుస్తూ జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నకిరకంటి వెంకన్న, యాస పుల్లారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి,నాగం సరిత, జహంగీర్, ఇమ్మరెడ్డి మహేష్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్,పగిళ్ళ అశోక్ రెడ్డి, నెల్లుట్ల మహేష్, దేవి రెడ్డి వెంకట రెడ్డి, కందుకూరి శ్రీకాంత్,బండపల్లి చందు, బత్తిని మురళి,ఉప్పుల శ్రీను,యాస సునీల్,పగిళ్ళ ఉపెందర్, యాస శ్యామ్, భాను తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీరవల్లి వెంకటరెడ్డి మృతి బాధాకరం
### సర్పంచ్ దున్న శ్రీనివాస్

**నడిగూడెం జనంసాక్షి**



గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీరవల్లి వెంకట్ రెడ్డి మృతి బాధాకరమని స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ కోదాడలో మృతి చెందిన వెంకట్ రెడ్డి భౌతిక దేహం పై పార్టీ కండువా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ గ్రామం లో పార్టీ బలోపేతానికి వెంకట్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని వారి కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పందిరి వెంకటరెడ్డి గుండు శ్రీను పల్లపు శ్రీను పందిరి వెంకటరెడ్డి వేపూరి సుధీర్ నర్సిరెడ్డి రామ్ రెడ్డి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సీతారాం రెడ్డి సుధాకర్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## భూదాన్ పోచంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా చేరాల ప్రకాష్ ఏకగ్రీవం
### జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనకు కృషి చేస్తా

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి) :**



భూదాన్ పోచంపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ చేరాల ప్రకాష్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా బెదరకోట శ్రవణ్, డబ్బీకార్ కాశీనాథ్, ఉపాధ్యక్షులుగా చేరాల లింగస్వామి, పెరుమాండ్ల అశోక్, ప్రధాన కార్యదర్శిగా దొడ్డమోని వంశీధర్, సహాయ కార్యదర్శిగా గోలి నరేందర్, ప్రచార కార్యదర్శిగా ఎర్రోజు గిరిబాబు, కోశాధికారిగా పోతగళ్ళ నరహరి, కన్వీనర్‌గా కొండమడుగు కృష్ణస్వామి ఎన్నికయ్యారు. గౌరవ సభ్యులుగా కటికారెడ్డి దామోదర్ రెడ్డి, ఎర్ర జగన్ గౌడ్, ఎడ్ల తిరుమల్ రెడ్డి, రావుల మోహన్ రెడ్డి, చేరాల కిరణ్, కే.వినోబాబు తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చేరాల ప్రకాష్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల సాధనకు కృషి చేస్తానన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులను అడ్డుకునేందుకు, వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు నూతన కమిటీ ఐక్యంగా పోరాడుతుందని స్పష్టం చేశారు.



## అమరవీరుల స్మారక వారోత్సవాలు
### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చిల్వకుంట్ల గ్రామ కార్యాలయం ప్రారంభోత్సవం

**నూతనకల్ నవంబర్ 9 (జనంసాక్షి)**

నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించాలని సోమవారం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగానే సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద జెండాను పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య ఎగరవేసి, నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం అమరవీరులను స్మరిస్తూ ఆ గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు ముప్పాని సుదర్శన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ విప్లవ ఉద్యమంలో మెరికలాంటి అనేకమంది త్యాగదనులు తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా పీడిత, తాడిత ప్రజల కోసం, ఈ దోపిడీ వ్యవస్థను రద్దు చేయాలని, సమ సమాజ నిర్మాణం కోసం, దున్నే వానికి భూమి కావాలని, భూస్వామ్య పాలకవర్గాలపై పోరాడుతూ పోలీసుల బూటకపు ఎన్కౌంటర్ల లో, పెత్తందారుల చేతుల్లో అమరత్వం చెందారని వారి ఆశయాల సాధన కోసం పోరాడాలని అన్నారు. చిల్వకుంట్ల గ్రామంలో సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయాన్ని ఉద్యమ కేంద్రంగా మలుచుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం, విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, జిల్లా కమిటీ సభ్యులు జటంగి సతీష్, గడ్డం జానయ్య, కూసు ఉప్పలయ్య,చీమల సోమయ్య, సత్తయ్య,పంతం శ్రీను,కూసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విత్తనపు వడ్లను విక్రయిస్తున్న షాపులపై చర్యలు తీసుకోవాలి
### కిసాన్ సెల జిల్లా కన్వీనర్ గోల్డ్ జగాల్ రెడ్డి

**కనగల్లు నవంబర్ 9 (జనంసాక్షి)**



అధిక ధరలకు విత్తనపు వడ్లను విక్రయిస్తున్న ఎరువుల దుకాణములపై చర్యలు తీసుకోవాలని జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి జిల్లా అధికారులను కోరారు. సోమవారంవిలేకరులతో గోల్డ్ జగాల్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో విపత్తు కారణంగా రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడకపోవడం మరియు జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్న దుష్ట రాష్ట్ర ప్రభుత్వం యాసంగిలో వరి పంటను వేయవద్దని ఆరుతడి పంటలను వేయాలని రైతులను అవగాహన కల్పిస్తుంటే అదును చూసి ఎరువుల దుకాణం యజమానులు ఏవేవో రకాల అని చెప్పి విత్తనపు వడ్లను అధిక ధరలకు విక్రయిస్తూ రైతులకు ఆర్థిక దోపిడి చేస్తున్నారని ఇట్టి దుకాణాలపై విజిలెన్స్ తనిఖీలను నిర్వహించి శాఖ పరిమైన చర్యలు తీసుకొని అవసరమైతే దుకాణముల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు కంటి తుడుపు చర్యలు తీసుకోకుండా కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.



## రైతులుకు అవగాహన
### భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి
### తహసీల్దార్ సరోజపావని

**మాడ్గులపల్లి, నవంబర్ 9( జనంసాక్షి):**

భూముల రీసర్వేకు రైతులు సంపూర్ణంగా సహకరించాలని తహసీల్దార్ సరోజపావని కోరారు మండలంలోని గుర్రప్పగూడెంగ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సు సోమవారం జరిగింది. రైతులకు ఎలాంటి భూ సమస్యలు రాకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ భూముల రీసర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తహసీల్దార్ తెలిపారు. ఈ సర్వే ద్వారా రైతులకు తమ పట్టా ప్రకారం ఉండాల్సిన భూమి వివరాలు స్పష్టంగా తెలుస్తాయని చెప్పారు. ఏ ఒక్క రైతుకు కూడా రీసర్వే ద్వారా ఇబ్బందులు కలగవని, ప్రతి ఒక్కరూ సర్వే నంబర్ల వారీగా గ్రామాల్లోకి వచ్చే అధికారులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, సర్వే పనులకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు పెండింగ్ భూముల వివరాలను సర్పంచ్ పందిరి మారయ్య తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో డీటీ కత్తుల సైదులు, ఆర్ఐ శ్యామ్, సత్యనారాయణ, జి పి ఓ లు ప్రశాంత్, పెదమం శ్రీనివాస్,గ్రామస్థులు కట్టా కృష్ణారెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, రమణయ్య, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ రవీందర్రావు

**కనగల్లు, నవంబర్ 9 (జనం సాక్షి)**



తురకపల్లి మాజీ సర్పంచ్ గోన ఎల్లమ్మ ఈనెల 30న అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం శాసనమండలి సభ్యుడు తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఆమె స్వగ్రామం ఎం గౌరారం చేరుకొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గోన రవీందర్రావు, మండల పార్టీ అధ్యక్షులు ఐత గోని యాదయ్య గౌడ్, నాయకులు పెరిక కరణ్ జయరాజ్, రావుల శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

# అమ్మనబోలులో ఘనంగా సీసీ కెమెరాల ప్రారంభం

- ఎస్పై కుమారస్వామి యాదవ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- సర్పంచ్ కృష్ణారెడ్డి సహకారంతో గొర్రెల కాపరుల భద్రతా చర్యలు



**మోటకొండూరు, నవంబరు 9 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో గొర్రెల యజమానుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని 13 మంది గొర్రెల యజమానులు (13 దొడ్లు) అందరూ కలిసి ఐక్యతతో ముందుకు వచ్చి, మొత్తం 6 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అబెడ్ నగర్ ఇన్‌చార్జ్ సర్పంచ్ కృష్ణారెడ్డి సహకారంతో, ఎస్పై కుమారస్వామి యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. గొర్రెల యజమానుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో దొడ్ల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. దొంగతనాలు జరగకుండా పశుసంపదకు రక్షణ కల్పించే ఉద్దేశంతో యజమానులే స్వయంగా ముందుకు వచ్చి ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎస్పై మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మోటకొండూరు మండలంలో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది.

# కార్తీక మాసం మొదటి సోమవారం శివయ్యకు ఘనంగా పూజలు

**మేళ్లచెరువు జనంసాక్షి :**



మేళ్లచెరువు గ్రామంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, తెల్లవారుజామునే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరు కోవడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది, ముందుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు, వైభవంగా వాయు లింగ అభిషేకం నిర్వహించారు, అనంతరం శ్రీ ఇష్టకామేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పంచామృత అభిషేకం, రాహు కేతువులకు అభిషేకాలు నిర్వహించారు, అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మహానివేదన, హారతి సమర్పించారు, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసిన అనంతరం ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని మేళ్లచెరువు గ్రామానికి చెందిన గోళ్ళ అనిల్ ధర్మపత్ని తనూజ దంపతులు నిర్వహించారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో అర్చకులు కొంగపాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, కార్యనిర్వహణాధికారి నాగెళ్ల శంబిరెడ్డి, ధర్మకర్తలు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామకృష్ణ, రాజారావు, రామారావు, దేవమనితో పాటు పలువురు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తేర్యాలలో జాతీయ న్యాయ సేవల దినోత్సవ వేడుకలు

## ఉచిత న్యాయ సహాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:న్యాయవాది జి. నాగరాజు

**మోటకొండూర్, నవంబరు 9 (జనంసాక్షి):** జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మోటకొండూర్ మండలంలోని తేర్యాల గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాది జి. నాగరాజు పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. నవంబర్ 9న న్యాయ సేవా అధికార చట్టం-1987 ఆవిష్కరించబడిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, పారిశ్రామిక కార్మికులు మరియు వార్షిక ఆదాయం రూ. 3 లక్షల లోపు ఉన్నవారు (సుప్రీంకోర్టులో రూ. 5 లక్షలు) ఉచిత న్యాయ సహాయానికి అర్హులని వివరించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవడం, వివాద రహిత గ్రామాల ఏర్పాటులో కమ్యూనిటీ మీడియేషన్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే బాల్య వివాహాల నిరోధక చట్టం, మాదకద్రవ్యాల దుర్వినియోగం, పిల్లలపై జరిగే నేరాలు-శిక్షలపై అవగాహన కల్పించారు. ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే 15100 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలని సూచించారు.గ్రామ సర్పంచ్ ఎం. లతాస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడచుకోవాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు కె. శ్రీశైలం, ఎం.డి. మౌలానా, గ్రామ సెక్రటరీ ఎం. రాజు, గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# పక్షవాత బాధిత హోంగార్డుకు సమాచారం గ్రూప్ ఆర్థిక చేయూత

## సీఐ సట్ల రాజు చేతుల మీదుగా రూ.30,200 ఆర్థిక సాయం అందజేత

**భద్రాచలం నవంబరు 09 (జనంసాక్షి)**



పక్షవాతంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డు సత్యనారాయణకు సమాచారం వాట్సాప్ గ్రూప్ సభ్యులు మానవతా దృక్పథం తో అండగా నిలిచారు. గ్రూప్ అడ్మిన్ విజ్జగిరి రాజా కిరణ్ చొరవతో సభ్యులంతా కలిసి రూ.30,200 సేకరించి బాధితుడికి అందజేశారు. పట్టణ సీఐ సట్ల రాజు చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. సత్యనారాయణ భార్య రమాదేవి గతంలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మంచానికే పరిమితం కాగా, ఇటీవల ఆయన కూడా పక్షవాతానికి గురై చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఫిజియోథెరపీ చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సమాచారం గ్రూప్ సభ్యులు వెంటనే స్పందించారు. ఒక్కరోజులోనే విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సీఐ సట్ల రాజు మాట్లాడుతూ, 2018 నుంచి ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంతో పాటు ఆపదలో ఉన్న రోగులు, విద్యార్థులు, చిన్నారులకు ఆర్థిక సహాయం అందిస్తూ సమాచారం గ్రూప్ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్‌తో పాటు సభ్యుల సేవా నిరతిని ప్రశంసించారు. కష్టకాలంలో ఓ కుటుంబానికి అండగా నిలిచిన సమాచారం గ్రూప్ సభ్యుల మానవతా సేవపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

- ఉద్యోగ, ఉపాధి మార్గాల వైపు యువత పయనించాలి
- ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు పిలుపు



**రామన్నపేట, నవంబర్ 9 (జనంసాక్షి):** డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ వంటి వ్యసనాలకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించి సన్మార్గంలో పయనించాలని ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని మునిపంపుల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ వారి సహకారంతో "హలో యువత.. ఎటువైపు నీ భవిత!" అనే నినాదంతో గ్రామ యువతకు డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ తదితర వ్యసనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు హాజరై మాట్లాడుతూ.. యువత దేశానికి,సమాజానికి భవిష్యత్తు ఆశాకిరణాలని, అలాంటి యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను అంధకారం చేసు కోవడం బాధా కరమన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం ఆరో గ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలను, సామాజిక సంబంధాలను విచ్ఛిన్నం చేస్తుందని హెచ్చరించారు. రామన్నపేట ఎస్.ఐ గోపతి సతీష్ మాట్లాడుతూ బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం వంటి వ్యసనాలకు అలవాటుపడి యువత ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను, కుటుంబ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా యువత తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం గురించి తెలిసినప్పుడు పోలీస్, ఎక్సైజ్ శాఖల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ గ్రామ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనే ఉద్దేశంతోనే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. యువత భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, మునిపంపుల గ్రామాన్ని మత్తు పదార్థాలు, బెట్టింగ్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉన్న ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు."వ్యసనాలను వీడుదాం.. జీవితాలను నిర్మించుకుందాం.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు పోటీ పడదాం" అనే సందేశంతో యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై అరుణ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, విఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ రాంరెడ్డి, సామాజిక కార్యకర్త నీలం శేఖర్, ఉపాధ్యాయులు కుక్కడపు రమేష్, పాలకవర్గం సభ్యులు యాదాసు లక్ష్మణ్,మేకల రాములు,కునూరు లక్ష్మమ్మ,గంటెపాక శ్రీను, మేకల జలేందర్ మాజీ యంపిటిసి గాదె పారిజాత,గంటెపాక శివ కుమార్,వేముల సైదులు, బూరుగు గోపి కృష్ణ, తోలుపునూరి చంద్రశేఖర్,జితేందర్,ఉడుతల శ్రీనివాస్,ఏలూరి అనిత,బాదే మంజుల,యాదాసు శోభ, బూడిద మారయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్ బి.హరిసింగ్



**సూర్యాపేట (జనంసాక్షి):**
ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచ కుండా నిర్దేశిత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.భూ సమస్యలు రెవిన్యూ కి సంబందించి 24 దరఖాస్తులు, డిపిఓకు 4, హౌజింగ్ పిడికి 2, డిడబ్ల్యుఓ 3, డిఈఓ 4, డిఎంహెచ్వో 2, డిఆర్డిఓ 2, మిగిలిన 15 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, డీఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యుఓ నరసింహారావు, డిపిఓ యాదగిరి, డిఐఈఓ సులోచన రాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్

**కొండమల్లేపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి):**
ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత కాలం కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రికి జన్మదిన దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మండల అధ్యక్షుడు బడుగు దానయ్య కన్నుమూత



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి) :** మాజీ మండల అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నాయకుడు బడుగు దానయ్య (69) సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన గతంలో టిడిపి రాష్ట్ర చేనేత సెల్ నాయకుడిగా, చేనేత ఉద్యమ నాయకుడిగా క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం తిరుపతి పద్మశాలి అన్నసత్రం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, నేతాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. దివంగత మాజీ హోంశాఖ మంత్రి ఏలిమినేటి మాధవరెడ్డికి ముఖ్య అనుచరుడిగా కొనసాగిన దానయ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో అత్యంత సన్నిహితంగా మెలిగారు. తెలుగుదేశం పార్టీని జిల్లా, మండల స్థాయిల్లో బలోపేతం చేయడానికి ఆయన ఎనలేని కృషి చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దానయ్య మృతి పట్ల పలువురు రాజకీయ, చేనేత వర్గాల నాయకులు తీవ్రగ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఆడబిడ్డలకు భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం ( జనంసాక్షి ) :**
తెలంగాణ ఆడబిడ్డలకు భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నడిగూడెం గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ యల్ మంగతో కళ్యాణ్ లక్ష్మి చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులను ఆదుకునేందుకు, వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సిల్దార్ సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంభంపాటి చైతన్య, దున్న లింగయ్య, బాణాల నాగరాజ్, షేక్ రియాజ్, కాసాని గోపీనాథ్, రెవిన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిబ్లక్‌పల్లి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పగడాల లింగస్వామి

### పార్టీ బలోపేతానికి కృషి చేస్తా:పగడాల లింగస్వామి



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి)**
మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామ బీజేపీ నూతన కమిటీని సోమ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల నరసింహా, నాయకు లు చినలచ్చి రామచంద్రం, ఉప్పునూతల శ్రీశైలం, కొంతం నరేష్, చినుకాని శంకరయ్య, చినలచ్చి పరమేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పగడాల లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా చిలుకూరి స్వామి, ప్రధాన కార్యదర్శిగా నాగెళ్ల బాలస్వామి, సహాయ కార్యదర్శిగా ఈరేటి శ్రీశైలం, కోశాధికారిగా ఉప్పునూతల నరేష్ ఎన్నికయ్యారు. 183వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా అమనిగంటి సురేష్, ఉపాధ్యక్షుడిగా ప్రసాదం రాజు, 184వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఉప్పునూతల జగదీష్, ఉపాధ్యక్షుడిగా కాసం వీరస్వామిని ఎన్నుకున్నారు. బీజేపీ యువమోర్చా గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆర్ల వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా వంగరి శరత్, కార్యదర్శి గా కొంతం కార్తీక్, సహాయ కార్యదర్శిగా ఈరేటి సాయి, కోశాధికారి గా కొంతం కార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పగడాల లింగస్వామి మాట్లాడుతూ.. గ్రామంలో బీజేపీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తానని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు.

## అర్వపల్లి పీ హెచ్ సీ లో ప్రత్యేక వైద్య పరీక్షలు

**జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):**



కుష్ఠు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రారంభ దశలోనే గుర్తించి క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ?లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్ సీ డీ సీ ) సర్వేలో భాగంగా సోమవారం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్ఠు వ్యాధి అనుమానితులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ అయిన వారికి అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ నాయక్ మాట్లాడుతూ, శరీరంలో ఎక్కడైనా చర్మంపై స్పర్శ లేని మచ్చలు, దద్దుర్లు ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కుష్ఠు వ్యాధి నివారణకు ఉచితంగా చికిత్స మరియు మందులను అందిస్తుందని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో డీపీఎం ఓ ఎస్ . సురేష్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ వి. లలిత, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందేలా నాణ్యమైన సేవలు

### ఎంజీ షాపింగ్ మాల్ లో నిర్వహించిన లక్కీ డ్రా లో పాల్గొన్న బిగ్ బాస్ కంటెస్టెంట్ ఝాన్సీ

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ఎంజీ షాపింగ్ మాల్ వారు వస్త్ర రంగంలో నాణ్యమైన సేవలను అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని, అభిమానాన్ని పొందుతూ ముందుకు సాగుతున్నారని బిగ్ బాస్ కంటెస్టెంట్ ఝాన్సీ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ షాపింగ్ మాల్ యజమాని సాగిరాజు వెంకటవాసు, వెంకట పద్మావతి ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండుగల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే అన్ని రకాల వస్త్రాలను ఎంజీ షాపింగ్ మాల్ లో అందుబాటు ధరలోనే ఉన్నట్లు తెలిపారు.అనంతరం సాగిరాజు వెంకటవాసు మాట్లాడుతూ దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని ప్రతి వెయ్యి రూపాయల కొనుగోలుపై ఒక లక్కీ డ్రా కూపన్ అందించినట్లు తెలిపారు.లక్కీ డ్రా కార్యక్రమానికి బిగ్ బాస్ కంటెస్టెంట్ ఝాన్సీ రావడం ఆనందంగా ఉందన్నారు.లక్కీ డ్రా లో విజేతలు కాని వారికి ఈ కూపన్లపై సంక్రాంతి పండుగ వరకు అదనంగా ఐదు శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు.లక్కీ డ్రా లో మొదటి బహుమతి టీవీఎస్ జుపిటర్ ను టి.హరీష్, రెండవ బహుమతి బాయ్స్ సైకిల్ ను జటంగి వెంకన్న, మూడో బహుమతి లేడీస్ సైకిల్ ను చీకూరి ప్రకాష్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఎంజీ షాపింగ్ మాల్ వెంకట పద్మావతి,తనూజ్, మేనేజర్ వర్మ, కస్టమర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 9 (జనంసాక్షి)**

దీపావళి పండుగ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి, వారితో కలిసి దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్న ఖమ్మం అర్బన్ డీసీసీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, మాజీ మేయర్ శ్రీమతి పూనకల్లు నీరజ , ఓబీసీ సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ , వడ్డెబోయిన శ్రీనివాస్ రావు , అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి ఏలూరి శ్రీనివాసరావు , జిల్లా కార్యదర్శి కోనేటి నారాయణ, షేక్ ముజీబ్ , అల్లే సాయి కిరణ్ , 48వ డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ , మల్లీదు మనీష్ , ఏదు నూతల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి సంతోషంలో పాలుపంచుకున్నారు.ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయి.ప్రతి పేదింటా ఆనందాల దీపావళి వెలగాలి.. ప్రతి కుటుంబం సొంతింటిలో సంతోషంగా ఉండాలి.. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ ఆకాంక్ష అంటూ నాగండ్ల దీపక్ చౌదరి వ్యక్తం చేశారు.

## కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడి

### ముగ్గురు అరెస్ట్.. మూడు కోడిపుంజులు, నగదు, బైక్‌లు స్వాధీనం

**ఖమ్మం టౌన్, నవంబర్ 09 (జనంసాక్షి):**

వీఎం బంజారా పోలీస్‌స్టేషన్ పరిధిలోని తల్లంపెంట గ్రామ సమీపంలో నరసింహస్వామి చెరువు వద్ద నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. డబ్బులు పందెంగా పెట్టి కోడి పందేలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో ఈ దాడి చేపట్టారు. ఏడుగురు వ్యక్తులు పందేలు నిర్వహిస్తుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి మూడు కోడిపుంజులు, రూ.15,800 నగదు, మూడు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించిన మరో నలుగురు పరారయ్యారు.ఈ ఘటనపై వీఎం బంజారా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. కోడి పందేలు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే సమీప పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

### చండూరులో అంబరాన్నంటిన
## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చండూరు, నంబరు 9 (జనంసాక్షి)



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో, చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ శ్రేణులు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాయి. స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంబరాలు జరుపుకున్నారు.ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 'రైతు భరోసా' పథకాన్ని ప్రకటించడంపై నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని వారు కొనియాడారు. అనంతరం బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతోందని, ఆయన ఆయురారోగ్యా లతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బురకల బిక్షమయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షులు గండు వెంకట్ గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు సయ్యద్ జావిద్, చండూరు మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరిగి శంకర్, బొమ్మకంటి సత్యనారాయణ ముదిరాజ్, రాపోలు వెంకటేశం, కారింగు మల్లికార్జున ముదిరాజ్, బుచ్చాల ప్రవీణ్ గౌడ్, పుల్లెంల మాజీ ఉప సర్పంచ్ ఇరిగి బుచ్చయ్య, కొయ్యగూర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అభిషేకం, సుదర్శన హోమం

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 9 (జనంసాక్షి)**

ఖమ్మం బ్రాహ్మణ బజార్ శ్రీ భూనీలా సమేత లక్ష్మీనరసింహ దివ స్వామి దేవాలయంలో సోమవారం స్వాతి నక్షత్రం సందర్భంగా మూలమూర్తులకి నవ కలశాలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రతి అమావాస్య సందర్భంగా వైభవంగా సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. సుదర్శన హోమంలో, ఆలయ చైర్మన్ రాయపూడి పద్మనాభం దంపతులు, వజ్రపు గోవర్ధన్ దంపతులు, వాలి సురేష్ బాబు దంపతులు, పాల్గొన్నారు. క్రమం తప్పకుండా, దేవాలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, స్వామి కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కార్యక్రమ నిర్వాహకురాలు చోడవరపు సరోజినమ్మ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొదుమూరి సుధారాణి , మిట్టపల్లి లక్ష్మి, దేవత తాయారమ్మ , ఆకుల మంజుల, కరుణ , ఉష, భక్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శేషు కుమార్, శ్రీనివాచార్యులు, రవి కిరణ్ కుమార్ యధావిధిగా సేవలు అందించారు.

## తొమ్మిది మందిపై కేసులు రెండు వాహనాలు సీజ్



**వలిగొండ, నవంబర్ 9 (జనంసాక్షి):**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ప్రొద్దుటూరు,ఎదుళ్లగూడెం గ్రామాల శివారులో మద్యం సేవిస్తున్న తొమ్మిది మందిపై కేసులు నమోదు చేసి, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఎస్ఐ తెలిపారు.



మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్. అనంతరం జగదీష్ రెడ్డి కేతావత్ బీల్యా నాయక్ తో దేవరకొండ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని,బిఆర్ఎస్పార్టీ నాయకులకు అందుబాటులో ఉంటూ బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారని తెలిపారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**

## కోడిపందాలు నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్ట్- ఎస్ ఐ షకీర్



**పెనుబల్లి నవంబర్ 9 (జనంసాక్షి):** పెనుబల్లి మండలం తాళ్లపంట గ్రామంలో ఆదివారం కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి,మూడు కోళ్లు, మూడు ద్విచక్ర వాహనాలు,రూ. 1,580 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వి ఎం బంజర్ ఎస్ఐ షకీర్ తెలియజేశారు, తాళ్లపెంట చెరువు కట్టపై కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఎస్ఐ షకీర్ బ్లూకోట్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ బాలు, హోంగార్డ్ సురేష్‌తో కలిసి దాడి నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ దాడిలో కోడిపందాలు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్దనున్న 3 కోళ్లు, 3 ద్విచక్ర వాహనాలతో పాటు రూ.1,580 లు స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది ఎస్ ఐ తెలిపారు.

## బొడిగె మీరాదేవి ఆకస్మిక మృతి బాధాకరం



**కొండమల్లేపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన స్వర్గీయ బొడిగె మల్లేశం గౌడ్ సతీమణి బొడిగె మీరాదేవి గౌడ్ దీపావళి పండుగ రోజు ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆమె మృతి వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్రగ్రాంతికి గురయ్యారు. మీరాదేవి మృదు స్వభావి, అందరితో కలివిడిగా ఉండే మంచి మనసున్న వ్యక్తిగా గ్రామంలో మంచి గుర్తింపు పొందారు. ఆమె ఆకస్మిక మరణం గ్రామానికే తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె కుమారుడు గౌతమ్ గౌడ్, బొడిగె రమేష్ గౌడ్, బొడిగె శంకర్ గౌడ్, బొడిగె బాలరాజు గౌడ్ లతోపాటు వారి కుటుంబ సభ్యులను పలువురు ప్రముఖులు పరామర్శించి విచారం వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ గేమ్స్ కు ఎంపికైన లావణ్య

### అభినందించిన పట్టణ సిఐ : గజ్జె. చరమందరాజు

**హుజూర్ నగర్ నవంబర్ 09 (జనంసాక్షి):**

?రాష్ట్రస్థాయి క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన సంఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ కె.లావణ్య వచ్చే నెలలో తమిళనాడు వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్ మహిళా వాలీబాల్ విభాగంలో తెలంగాణ పోలీస్ జట్టు తరపున జాతీయస్థాయి పోటీలకు ఎంపికై పోలీస్ శాఖకు వన్నె తెచ్చారు. ?పోలీస్ శాఖలో విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే సిబ్బంది క్రీడా రంగంలోనూ రాణించగలరని నిరూపిస్తూ లావణ్య ఈ ఘనత సాధించడం జిల్లా పోలీసులు హర్ష వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐ చరమంద రాజు మాట్లాడుతూ...రాష్ట్రస్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో ఆమె కనబరిచిన అత్యుత్తమ ప్రతిభే జాతీయస్థాయి ఎంపికకు అర్హత సాధించిందన్నారు. ?ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కానిస్టేబుల్ లావణ్యను సోమవారం పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ చరమంద రాజు, ఎస్సై చలకంటి నరేష్ , పోలీస్ సిబ్బంది ఆమెను అభినందించారు. తమిళనాడులో జరగబోయే జాతీయ పోటీల్లోనూ ఆమె ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలంగాణ రాష్ట్రానికి, పోలీస్ శాఖకు పతకం సాధించి పెట్టాలని వారు ఆకాంక్షించారు.



# ఏఐకేఎస్ రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ఖమ్మం, కార్పొరేషన్ నవంబర్ 09 (జనంసాక్షి)**

?తెలంగాణ సాయుధ పోరాట పురిటిగడ్డ నల్లగొండ పట్టణ వేదికగా ప్రతిష్టాత్మకంగా జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్ ) 36వ జాతీయ మహాసభలను, నవంబర్ 15వ తేదీన భారీ ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ రైతు బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో నల్లగొండ జిల్లాలో నిర్వహించనున్న రైతు సంఘం జాతీయ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఖమ్మం సుందరయ్య భవనంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు లతో కలిసి అయన ఘనంగా జాతీయ సభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాలు, కార్పొరేట్ శక్తుల దోపిడీ విధానాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించే దిశగా ఈ మహాసభలు చారిత్రాత్మక వేదిక కానున్నాయని ఆయన స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న తరుణంలో, వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన పన్నెండు సంవత్సరాల కాలంలో అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు తలొగ్గి, విదేశీ శక్తులకు, కార్పొరేట్ సంస్థలకు దేశీయ వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను ఎటువంటి దిగుమతి సుంకాలు లేకుండా, జీరో ట్యాక్స్‌తో దేశంలోకి యథేచ్ఛగా దిగుమతి చేసుకునేలా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని మండిపడ్డారు. దీనివల్ల దేశంలో పండే ఆహారధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని, నిత్యం




ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ వాణిజ్య ఒప్పందాల ద్వారా దేశీయ ఆహారధాన్యాల పంటలకు తీవ్రమైన కొరత ఏర్పడే ప్రమాదం ముంచుకొస్తోందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలోనే రైతాంగ హక్కులను పరిరక్షించుకోవడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టడానికి దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగాన్ని ఐక్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోతినేని సుదర్శన్ నొక్కిచెప్పారు. 1936 ఏప్రిల్ 11న లక్నోలో సామ్రాజ్యవాదానికి, వలసపాలనకు వ్యతిరేకంగా, భూస్వామ్య వ్యవస్థ రద్దు కోరుతూ, రైతుల హక్కులను కాపాడాలనే మహోన్నత ఆశయంతో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి గత 90 సంవత్సరాలుగా ఈ దేశంలో రైతుల పక్షాన నిలబడి అనేక చారిత్రాత్మక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తూ వస్తోందని తెలిపారు. ఢిల్లీ వేదికగా దేశ రైతాంగం ఐక్యమై సాగించిన చారిత్రాత్మక పోరాట స్ఫూర్తితోనే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేసేందుకు పెద్ద ఎత్తున ఈ మహాసభలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.నల్లగొండ గడ్డకు ఉన్న చారిత్రాత్మక పోరాట వారసత్వాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ అయిన నల్లగొండలో ఆనాడు "దున్నేవాడికి భూమి కావాలి, వెట్టిచాకిరి రద్దు కావాలి" అని ఇచ్చిన నినాదం ఎంతటి చైతన్యాన్ని తెచ్చిందో, నేడు అదే స్ఫూర్తితో "కార్పొరేట్ల దోపిడీ నశించాలి, రైతాంగాన్ని, వ్యవసాయం కాపాడబడాలి" అనే బలమైన నినాదంతో ఈ మహాసభలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విదేశీ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించే అంశంపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని వెల్లడించారు.

?ఈ మహాసభల ప్రారంభ సూచికగా నవంబర్ 15వ తేదీన నల్లగొండ పట్టణంలో లక్ష మంది రైతాంగంతో తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని సమస్త రైతాంగం, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాలు, రైతు శ్రేయోభిలాసులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకునే ఈ మహోజ్జ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల ప్రత్యామ్నాయ రాజకీయ, ఆర్థిక విధానాలను నిర్మించే ఈ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.కార్మికుల సంక్షేమం, రైతు కూలీల సమస్యలపై ఈ జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు యం. సుబ్బారావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్.కె. మీరా, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పడగల నాగేశ్వరరావు, నామా లక్ష్మి నారాయణ, రెడపంగి ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేద్దిరాజు క్యాంప్ కార్యాలయంలో ఎల్ఓసి అందజేత

**ఖమ్మం, కార్పొరేషన్ నవంబర్ 9 (జనంసాక్షి)**



ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసు మేరకు వెన్ను సంబంధిత సమస్యతో బాధ పడుతున్న బాధితురాలికి ఆపరేషన్ కు నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2 లక్షల విలువైన ఎల్ఓసి లేఖను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన టి.విజయ గత కొంతకాలంగావెన్ను నొప్పి సమస్యతో బాధపడుతోంది. నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం కొరకు సంప్రదించగా శస్త్ర చికిత్స చేయాలని ఆమెకు వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ప్రభుత్వ సహాయం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించగా ఆయన ప్రభుత్వానికి చేసిన సిఫారసు మేరకు రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన లేఖను ఎంపీ వ్యక్తిగత సహాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ బాధితురాలికి అందజేశారు.

### వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో

# కోడి పందేలస్థావరాల పై దాడి

### 8మంది అరెస్ట్

**ఖమ్మం టౌన్ నవంబర్ (9) జనంసాక్షి**

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోడవరం గ్రామ తండ దగ్గర రోడ్ పక్కన కాలి ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు డబ్బు లు పందెంగా చేస్తూ కోడి పందేలు నిర్వహిస్తున్న రని విశ్వసనీయ సమాచారం మేరకు వేంసూరు. పోలీసులు దాడినిర్వహించారని సి ఐ సర్వయ్య తెలిపారు ఈ దాడి లో డబ్బులు పందెంగా.పెట్టీ కోడి పందేలు నిర్వహిస్తున్న 8మంది వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు పోలీసులను గమనించి కొంతమంది మోటారు సైకిల్ లను అక్కడే వదిలి పెట్టీ పరారయ్యారు పట్టుబడిన 8మంది 1 చిట్టిమాది సత్యంబాబు (వేంసూరు)2సింగిశాల వెంకటేశ్వరావు (చోడవరం) 3భీమిరెడ్డి వంశీ(మర్లపాడు) 4దార్ల వెంకటేశ్వరావు( రేజర్ల సత్తుపల్లి మండలం)5ముకర శ్రీనివాసరావు (నిబీతీ జిల్లా)6బాణం రాజబాబు (సింగరేణి క్వార్టర్స్ సత్తుపల్లి)థానే శంకర్ (మార్లపాడ్)షేక్ సాజిద్ (వేంసూరు)నిందితులనుండి 3పందెంకొల్లు .3100 నగదు. 13 వివిధ కంపెనీలకు చెందిన మోటారు సైకిలు లుపట్టుబడిన 8మంది వ్యక్తులు. నగదు.మోటారు. సైకిళ్ళ ను.వేంసూరు పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# త్రివేణి హాస్టల్ విద్యార్థుల దీపావళి సంబరాలు

### తల్లిదండ్రుల ప్రేమను మైమరిపించిన గురువులు

**ఖమ్మం, (జనంసాక్షి) :**



ఖమ్మంలోని త్రివేణి పాఠశాల హాస్టల్ విద్యార్థులు దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సి.ఓ. అడ్మిన్ అప్పారావు, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, హాస్టల్ ఇంచార్జ్ వేణు, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ విద్యార్థులతో కలిసి బాణాసంచా కాల్చి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. కుటుంబాలకు దూరంగా ఉంటున్న హాస్టల్ విద్యార్థులకు పండుగల సమయంలో కుటుంబ వాతావరణాన్ని కల్పించడం ఎంతో ఆనందదాయకమని, విద్యతో పాటు ఆనందం, ఆత్మీయత, విలువలు కూడా విద్యార్థుల ఎదుగుదలలో ముఖ్యమని తెలిపారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు పండుగలను ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని, ఐకమత్యం, ఆప్యాయతలను అలవర్చుకోవాలని సూచించారు.



విద్యార్థులకు ఆత్మీయతను పంచుతూ నిర్వహించిన ఈ వేడుకలు వారి ముఖాల్లో ఆనందాల వెలుగులు నింపాయి.

# చంద్రుగొండలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, నవంబర్ 9 (జనం సాక్షి):**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చంద్రుగొండ మండల కేంద్రంలోని అయ్యన్నపాలెం రైతు వేదికలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆది నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామగ్రామాన ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్సలు పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ప్రభుత్వ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ఆర్సీఎం చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని ముఖ్యమంత్రి జన్మదిన కేక్ కట్ చేసి వేడుకల్లో



భాగస్వాములయ్యారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, భోజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, తుమ్మలపల్లి సురేష్, సర్పంచులు కృష్ణవేణి, కేవీఆర్, గుగులోతు బాబు, ధరావత్ రామారావు, నాయకులు చిట్టెం శెట్టి మహేష్, దారం గోవింద్ రెడ్డి, సారేపల్లి శేఖర్, ఇమ్రాన్, వసీం పాషా, కిరణ్ రెడ్డి, బుంగ శ్రీను, రసూల్, సంక శంకర్, పుల్లయ్య, చాపలమడుగు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో రూ.64.63 కోట్ల ధాన్యం మాయం

## ❍ సీఎంఆర్ అక్రమాలపై శ్వేతపత్రం ఏదీ? ❍ ముగ్గురు మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారు? ❍ తుఫాను బాధితులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి..

## ❍ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్..



**ఖమ్మం, నవంబర్ 09, (జనంసాక్షి) :**
ఖమ్మం జిల్లాలో గత సీజన్ల నుంచి రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం, ప్రభుత్వం తిరిగి పొందాల్సిన బియ్యం అప్పగింతలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, సుమారు రూ.64.63 కోట్ల విలువైన ధాన్యం లెక్కల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మిల్లర్లు, కొందరు అధికారుల కుమ్మక్కుతోనే ఈ కుంభకోణం జరిగిందని ఆయన మండిపడ్డారు. రైతాంగం ఎదుర్కొంటున్న ఈ ప్రధాన సమస్యలతో పాటు తుఫాను నష్టపరిహారం తదితర డిమాండ్లపై సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆయన జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. 2026లో తనిఖీలు నిర్వహించిన 14 రైస్ మిల్లుల్లో భారీ స్థాయిలో నిల్వల వ్యత్యాసాలు వెలుగుచూడటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి 2022-23 నుంచి 2026-27 వరకు జిల్లాలోని అన్ని సీఎంఆర్ రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం, తిరిగి పొందిన బియ్యం, మిగిలిన బకాయిలు తదితర వివరాలతో సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని పట్టుబట్టారు. ఆరు మిల్లుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు వస్తున్న సమాచారంపై స్పష్టతనిస్తూ, ఆ మిల్లుల పేర్లు, యజమానుల వివరాలు, కేసుల ప్రస్తుత స్థితిని బహిర్గతం చేయాలని కోరారు. అదేవిధంగా, 11 మిల్లుల నుంచి ఇప్పటివరకు ఎంత వసూలు చేశారు, ఇంకా ఎంత బకాయి ఉందనే వివరాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. బకాయి పడ్డ మిల్లర్ల ఆస్తులను చట్టప్రకారం జప్తు చేసి వేలం వేయాలని, విచారణ పూర్తయ్యే వరకు స్టాక్ రిజిస్టర్లు, రవాణా పత్రాలు భద్రపరచాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి మిల్లర్లకు సహకరించిన అధికారుల పాత్రపైనా స్వతంత్ర విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని పలు రైస్ మిల్లుల వ్యవహారంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 14న శ్రీరామ మోడ్రన్ రైస్ మిల్లులో నిర్వహించిన తనిఖీల్లో నమోదైన ధాన్యం నిల్వలకు, వాస్తవంగా ఉన్న నిల్వలకు మధ్య ఏకంగా 313.320 మెట్రిక్ టన్నుల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారని, దీనికి బాధ్యులైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలన్నారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని శ్రీ అరుణాచల రైస్ మిల్లులో గుర్తించిన నిల్వల వ్యత్యాసాలపై పూర్తి విచారణ జరపాలని కోరారు. కొనిజర్ల మండలం లాలాపురంలోని ఏఎస్ఏఆర్ రైస్ ప్రొడక్ట్స్ కు సంబంధించి రూ.81.60 కోట్ల బకాయిలు, జరిమానాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను, అలాగే మంగళగూడెంలోని శ్రీ సత్యనారాయణ సిల్క్ అండ్ సార్ టెక్స్ మిల్లు నుంచి రావలసిన సుమారు రూ.13.8 కోట్ల బకాయిలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని మిల్లులపై ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి విచారణ నివేదికను మీడియాకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల ప్రజాధనం పక్కదారి పడుతుంటే జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రులు కేవలం హెలికాప్టర్లలో తిరగడం, పర్యటనలు చేయడం వరకే పరిమితం కాకుండా ప్రజాధనాన్ని కాపాడాల్సిన బాధ్యతను సైతం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ భారీ కుంభకోణంలో మంత్రులకు, రాజకీయ నాయకులకు లేదా ఇతర ప్రజాప్రతినిధులకు ఏమైనా ప్రయోజన సంబంధాలు ఉన్నాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని, దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మంత్రులకు ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేకపోతే విచారణకు పూర్తిగా సహకరించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. అధికారులు సైతం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. సీఎంఆర్ అక్రమాలతో పాటు ఇటీవల సంభవించిన మొరసు తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుఫాను ప్రభావంతో మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న ప్రతి పంటకు సమగ్రంగా సర్వే నిర్వహించి, కౌలు రైతులతో సహా నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ.50,000 చొప్పున ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ పరిహారం చెల్లించాలన్నారు. దీంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల వల్ల కలిగే నష్టాల నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం వ్యవహారంలో జరిగిన అక్రమాలను వెలికితీయడంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రజాధనానికి సంబంధించిన ఈ వ్యవహారాన్ని రాజకీయ ఒత్తిళ్లతో నీరుగార్చే ప్రయత్నం చేస్తే బీజేపీ కిసాన్ మోర్చా చూస్తూ ఊరుకోదని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తక్షణమే మిల్లులపై దాడులు నిర్వహించి సీఎంఆర్ బియ్యం, బకాయిలను రికవరీ చేయని పక్షంలో, తుఫాను బాధిత రైతులకు పరిహారం చెల్లించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరుకుల్ల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు మండెపూడి నాగేశ్వరరావు, ఆపతి వెంకట రామారావులతో పాటు పార్టీ నాయకులు శ్రీ తిప్పాల లక్ష్మీరెడ్డి, బిచ్చు నాయక్, చింత నిప్పు రామారావు, జ్వాలా నరసింహారావు, బొల్లా వెంకట్ నారాయణ యాదవ్, రాంబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల ముఖాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో ఘనంగా దీపావళి వేడుకలు

**లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకున్న వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు**



**చింతకాని, (జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. మండల పరిధిలోని వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారుల ఇళ్లను నేరుగా సందర్శించి, వారి కుటుంబాలతో కలిసి దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ అమరలపూడి శ్రీను, పంచాయతీ కార్యదర్శి అయినాల శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షుడు ఎస్.కె. మొయిన్‌లతో కూడిన బృందం లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అందించిన నివాసాలతో సొంతింటి కల సాకారమైన నిరుపేద కుటుంబాల్లో పండుగ పూట మరింత సంతోషం వెల్లివిరిసింది. నాయకులు లబ్ధిదారులతో ఆత్మీయంగా ముచ్చటించి స్వీట్లు పంచుకున్నారు. ప్రజల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రజాప్రతినిధులుగా తమకు నిజమైన పండుగని, ప్రజలతో కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం పెద్ద శంకర్రావు, ఎస్.కె. జహర్మియా, కంసాని శంకర్రావు, గోరక వెంకట్ రెడ్డి, వేములపల్లి సూర్యం, ఆవుల సైదులు, మిట్టపల్లి కొండలరావు, లాకావత్ సత్యనారాయణ, లాకావత్ హరీష్, వేములపల్లి హరీష్, ఆవుల గోపి, ఎస్.కె. నాగూర్ పాషా, ఆవుల నాగరాజు, రాగం నాగరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎర్రదండు కదిలింది.. రైతన్న గర్జించింది

### రైతుల వేషధారణలతో ఖానాపురంలో వినూత్న ప్రదర్శన

### నల్లగొండ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : పోతినేని, మందడపు పిలుపు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఈ నెల 15వ తేదీన నల్లగొండలో నిర్వహించనున్న 36వ అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఖానాపురం హవేలి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'రెడ్ ర్యాలీ' ఎర్రజెండాల రెపరెపలతో దద్దరిల్లింది. ఖానాపురం నుంచి టేకులపల్లి బ్రిడ్జి వరకు సాగిన ఈ భారీ ప్రదర్శనలో యువతీ, యువకులు సంప్రదాయ పంచెలు, గోచి చీరలు ధరించి వినూత్న రీతిలో రైతుల వేషధారణతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొంగల తిరుపతిరావు అధ్యక్ష తన జరిగిన సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, సీఐటీయూ అఖిల భారత కోశాధికారి మందడపు సాయిబాబు ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా రైతాంగం తీవ్ర ఆందోళనతో ఉందన్నారు. గతంలో రైతులు రక్తమోడ్చి, పెద్ద ఎత్తున పోరాడి కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలను ఏ విధంగా రద్దు చేయించారో నేతలు గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, హక్కుల పరిరక్షణపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల నుంచి వేలాది మంది ప్రతినిధులు నల్లగొండ మహాసభలకు తరలివస్తున్నారని, భవిష్యత్ సమరశీల పోరాట కార్యాచరణను ఈ వేదికపైనే రచిస్తామని స్పష్టం చేశారు. రైతుల ఐక్యతను చాటుతూ సాగిన ఈ వినూత్న ప్రదర్శన ఉద్యమ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రైతులు, కార్మికులు, యువత, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, బొంతు రాంబాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై.విక్రమ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రా శ్రీనివాసరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య, రాజకీయ విద్య విభాగం నాయకులు బండారు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నేతలు ఎస్.కె. మీరా సాహెబ్, చిలుకల వెంకటేశ్వరరావు, హవేలి కమిటీ సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగయ్య, ఖానాపురం, టేకులపల్లి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్ కు నాయి బ్రాహ్మణ సమైక్య సంఘం వినతి పత్రం

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 9 (జనం సాక్షి ) ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం ఖమ్మం నగర కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రాన్ని అందజేశారు.?ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కులవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నాయీ బ్రాహ్మణ వర్గం కాలక్రమేణా తీవ్ర సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సవాళ్లు ఎదురై మా కుటుంబాలు తీవ్ర జీవనోపాధి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

**వినతిపత్రంలో పొందుపరిచిన ముఖ్య డిమాండ్లు:**

మెడికల్ కాలేజీలో పోస్టుల కేటాయింపు: ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఁ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న బార్బర్ (క్షౌరకుడు) ఉద్యోగ పోస్టులను 100% కులవృత్తిదారులైన నాయీ బ్రాహ్మణ వర్గానికే కేటాయించాలి.ప్రభుత్వ సంస్థలలో ప్రాధాన్యత: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, బీసీ/ఎస్సీ/ఎస్టీ హాస్టళ్లు, జైళ్లు, పోలీస్ శిక్షణ కేంద్రాలు మరియు ఇతర ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో బార్బర్/క్షౌర వృత్తికి సంబంధించిన ఉద్యోగాలు లేదా కాంట్రాక్టు పనులను మా వర్గానికే కేటాయించాలి.రాష్ట్రవ్యాప్త జీవో జారీకి కృషి: ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో క్రమబద్ధంగా అమలు చేయడానికి వీలుగా ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో జారీ అయ్యేలా కలెక్టర్ తమ వంతు సిఫార్సు చేయాలి.ఆధునిక పరికరాలు ఆర్థిక సహాయం: ఆధునిక పద్ధతిలో సేవలు అందించడానికి నాయీ బ్రాహ్మణ యువతకు అడ్వాన్స్‌డ్ బార్బరింగ్ కిట్లు అందించడంతో పాటు స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు కల్పించాలి. ఆరోగ్య భద్రత, ప్రమాద భీమా: కెమికల్ ఉత్పత్తులతో పనిచేస్తూ ఆరోగ్య సమస్యల బారిన పడుతున్న కులవృత్తిదారులకు ఉచిత ఆరోగ్య భద్రత మరియు ప్రమాద భీమా సదుపాయం కల్పించాలి. మా విజ్ఞప్తులపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తగిన



చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం:సింగారపు చంద్రమౌళి,సింగారపు కృష్ణ,రాసమల్ల జానీ, జంపాల జంపన్న, జంపాల రమేష్, ఉపేందర్, సాయి ఇతర నాయకులు, సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

**నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116 విరాళం**

**భద్రాచలం నవంబరు 09 (జనంసాక్షి)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సోమవారం నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుక భక్తులను ఆకట్టుకుంది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం తదితర కార్యక్రమాలను వైదిక బృందం సంప్రదాయబద్ధంగా నిర్వహించింది. ఇదిలా ఉండగా, దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భద్రాచలం అశోక్‌నగర్ కాలనీకి చెందిన కె. రామకృష్ణ, వనజ దంపతులు రూ. 1,00,116 విరాళంగా అందజేశారు. భక్తితో అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దంపతులను దేవస్థానం అధికారులు అబి. నందించారు.



# పంజాల ఐలయ్యకు గౌరవ డాక్టరేట్

**35 ఏళ్లుగా విద్య, సామాజిక సేవా రంగాల్లో విశేష కృషికి గుర్తింపు**

**ఖమ్మం రూరల్,నవంబర్ 9 (జనంసాక్షి):**



ఏదులాపురం మున్సిపాలిటీ టీచర్స్ కాలనీకి చెందిన ప్రముఖ రచయిత, కవి, జర్నలిస్ట్, విశ్రాంత ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు గౌరవ డాక్టరేట్ లభించింది. విద్యా, సాహిత్య, సామాజిక రంగాల్లో 35 ఏళ్లుగా ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తించిన వెబ్బిక్ యూనివర్సిటీ ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ కాన్వొకేషన్‌లో హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచార్యులు, రామకృష్ణ ఉప్పల, శ్రీనివాస్ గుప్తాల చేతుల మీదుగా ఐలయ్య గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు.ఉపాధ్యాయుడిగా తరగతి గది బోధనకే పరిమితం కాకుండా సామాజిక విద్య, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఐలయ్యకు గౌరవ డాక్టరేట్ లభించడంపై పలువురు ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# దీపావళి వేళ పేదల ఇంట వెలిగిన ఇందిరమ్మ ఇళ్ల దీపాలు

**◆ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు**

**కొండమల్లేపల్లి, నవంబర్ 9 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో దీపావళి పండుగ వేళ గ్రామంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న సొంత ఇళ్లలో లబ్ధిదారులు ఘనంగా గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లను పూలతో, మామిడి తోరణాలతో, దీపాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇంటి యజమానులు గిరి నాగమ్మ శ్రీను. లింగంపల్లి అంజమ్మ శ్రీనివాసులు, గిరి వెంకటయ్య, సివార్ల పెద్దయ్యలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కలను కంటున్నాం.పభుత్వానికి, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ధన్యవాదాలు" అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటివరకు గుమ్మడవల్లి గ్రామంలో మొదటి విడతలో 15 ఇందిరమైండ్లు ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశానుసారం మంజూరు కాగా 12 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యాయని మరొక మూడు నిర్మాణ దశలో దీపావళి పండుగ రోజు గుమ్మడవెల్లి గ్రామంలో నిజమైన దీపావళిగా లబ్ధిదారులు జరుపుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం



ఇందిరమ్మ ఇండ్లతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు మంజూరు పేదల సంక్షేమమే కాంగ్రెస్ సంక్షేమం అని కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు ప్రజలకు యువతకు మహిళలకు మరిన్ని అద్భుత సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమలత రమేష్ కుమార్, ఉపసర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ అదిరాల రాములు, వార్డు మెంబర్లు నిరంజన్, షేక్ జహంగీర్, పెద్దిరాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దీపావళి వెలుగులా ప్రతి ఇంట్లో సంతోషం వెలగాలని వారు ఆకాంక్షించారు.

# జిల్లా కలెక్టర్కు బిజెపి నాయకుల వినతి పత్రం



ఖమ్మం, నవంబర్ 09 **(జనంసాక్షి):**

ఖమ్మం జిల్లాలో గత సీజన్ల నుంచి రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం, ప్రభుత్వం తిరిగి పొందాల్సిన బియ్యం అప్పగింతలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, సుమారు రూ.64.63 కోట్ల విలువైన ధాన్యం లెక్కల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆయన జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. 2026లో తనిఖీలు నిర్వహించిన 14 రైస్ మిల్లుల్లో భారీ స్థాయిలో నిల్వల వ్యత్యాసాలు వెలుగు చూడటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి 2022-23 నుంచి 2026-27 వరకు జిల్లాలోని అన్ని సీఎంఆర్ రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం, తిరిగి పొందిన బియ్యం, మిగిలిన బకాయిలు తదితర వివరాలతో సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని పట్టుబట్టారు. ఆరు మిల్లుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు వస్తున్న సమాచారంపై స్పష్టతనిస్తూ, ఆ మిల్లుల పేర్లు, యజమానుల వివరాలు, కేసుల ప్రస్తుత స్థితిని బహిర్గతం చేయాలని కోరారు. అదేవిధంగా, 11 మిల్లుల నుంచి ఇప్పటివరకు ఎంత వసూలు చేశారు, ఇంకా ఎంత బకాయి ఉందనే వివరాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. బకాయి పడ్డ మిల్లర్ల ఆస్తులను చట్టప్రకారం జప్తు చేసి వేలం వేయాలని, విచారణ పూర్తయ్యే వరకు స్టాక్ రిజిస్టర్లు, రవాణా పత్రాలు భద్రపరచాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి మిల్లర్లకు సహకరించిన అధికారుల పాత్రపైనా స్వతంత్ర విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని పలు రైస్ మిల్లుల వ్యవహారంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 14న శ్రీరామ మోడ్రన్ రైస్ మిల్లులో నిర్వహించిన తనిఖీల్లో నమోదైన ధాన్యం నిల్వలకు, వాస్తవంగా ఉన్న నిల్వలకు మధ్య ఏకంగా 313.320 మెట్రిక్ టన్నుల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారని, దీనికి బాధ్యులైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలన్నారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని శ్రీ అరుణాచల రైస్ మిల్లులో గుర్తించిన నిల్వల వ్యత్యాసాలపై పూర్తి విచారణ జరపాలని కోరారు. కొనిజర్ల మండలం లాలాపురంలోని ఏఎస్ఏఆర్ రైస్ ప్రొడక్ట్స్ కు సంబంధించి రూ.81.60 కోట్ల బకాయిలు, జరిమానాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను, అలాగే మంగళగూడెంలోని శ్రీ సత్యనారాయణ సిల్క్ అండ్ సార్ టెక్స్ మిల్లు నుంచి రావలసిన సుమారు రూ.13.8 కోట్ల బకాయిలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని మిల్లులపై ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి విచారణ నివేదికను మీడియాకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.తుఫాను ప్రభావంతో మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న ప్రతి పంటకు సమగ్రంగా సర్వే నిర్వహించి, కౌలు రైతులతో సహా నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ.50 వేణు చొప్పున ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ పరిహారం చెల్లించాలన్నారు. దీంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల వల్ల కలిగే నష్టాల నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. తక్షణమే మిల్లులపై దాడులు నిర్వహించి సీఎంఆర్ బియ్యం, బకాయిలను రికవరీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరుకుల్ల వెంకటేశ్వర్లు, మండెపూడి నాగేశ్వరరావు, ఆపతి వెంకట రామారావు,తిప్పాల లక్ష్మీరెడ్డి, బిచ్చు నాయక్, చింత నిప్పు రామారావు, జ్వాలా నరసింహారావు, బొల్లా వెంకట్ నారాయణ యాదవ్, రాంబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఛాంబర్ సభ్యత్వ రుసుముల లెక్కలపై తీవ్ర చర్చ..

# రూ.5.50 లక్షలు ఏమయ్యాయి?

### ◆ బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశారా? సభ్యుల ప్రశ్నలు.. కమిటీల అధికారాలపైనా నిలదీత

### ◆ లెక్కలు వెల్లడించాలి.. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి






**భద్రాచలం నవంబరు 09 (జనంసాక్షి)**

శ్రీ సీతారామ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో సభ్యత్వ నమోదు ప్రక్రియ, వసూలైన నగదు లెక్కలు, ఓటరు జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ అంశాలు ఇప్పుడు సభ్యుల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా సుమారు 1,100 మంది సభ్యుల నుంచి వసూలైన రూ.5.50 లక్షల సభ్యత్వ రుసుము ఎక్కడ ఉంది? సంస్థ అధికారిక బ్యాంకు ఖాతాలో జమ చేశారా? లేదా? అన్న ప్రశ్నలు సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు సభ్యత్వ నమోదు కోసం ఏర్పాటు చేసిన కమిటీకి ఎన్నికల నిర్వహణలో జోక్యం చేసుకునే అధికారం ఎవరిచ్చారనే అంశంపైనా స్పష్టత కోరుతున్నారు. గత ఆగస్టులో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యత్వ నమోదు కోసం ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 31వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు గడువు విధించి, ఒక్కో సభ్యత్వానికి రూ.500 చొప్పున రుసుము వసూలు చేశారు. తాజాగా సామాజిక మాధ్యమాల్లో సుమారు 1,100 మందితో కూడిన ఓటరు జాబితా వెలువడటంతో సభ్యత్వ నమోదు ప్రక్రియపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ లెక్కన సభ్యత్వ రుసుముల రూపంలో సుమారు రూ.5.50 లక్షలు వసూలైనట్లు తెలుస్తోంది.

**- రూ.5.50 లక్షలపై లెక్కలేవీ?**

సభ్యుల నుంచి వసూలు చేసిన ఈ మొత్తం ప్రస్తుతం ఎవరి వద్ద ఉంది? ఛాంబర్ అధికారిక బ్యాంకు ఖాతాలో జమ చేశారా? జమ చేసినట్లయితే అందుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీల వివరాలేమిటి? నగదు వసూలు చేసిన తేదీలు, సభ్యుల వివరాలు, జారీ చేసిన రసీదులు, ఖాతాలో జమ చేసిన మొత్తానికి సంబంధించిన ఆధారాలను ఎందుకు వెల్లడించడం లేదని సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి సభ్యుడి నుంచి వసూలు చేసిన సొమ్ముకు సంబంధిత కమిటీ పూర్తి లెక్కలు చూపించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేస్తున్నారు.

**- సభ్యత్వ కమిటీకి ఎన్నికల అధికారం ఎవరిచ్చారు?**

మరోవైపు సభ్యత్వ నమోదు కోసం మాత్రమే ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ ఎన్నికల ప్రక్రియలో కీలక నిర్ణయాలు తీసుకోవడం ఎలా సాధ్యమైందనే ప్రశ్న తలెత్తుతోంది. ఇప్పటికే సంస్థకు రిజిస్ట్రేషన్ కమిటీ ఉండగా, సభ్యత్వ నమోదు కమిటీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం, ఎన్నికల కమిటీల నియామకానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం వెనుక ఉన్న విధివిధానాలేమిటని సభ్యులు నిలదీస్తున్నారు. ఈ కమిటీకి సర్వసభ్య సమావేశం ఏ మేరకు అధికారాలు కల్పించింది? ఎన్నికల కమిటీల నియామకానికి సభ్యుల ఆమోదం ఉందా? అనే అంశాలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతున్నారు. సభ్యుల హక్కులను విస్మరించవద్దు సంస్థకు సంబంధించిన సభ్యత్వ నమోదు నుంచి ఓటరు జాబితా తయారీ వరకు ప్రతి దశలో నిబంధనలు పాటించాలని, సభ్యులందరికీ సమాన సమాచారం అందించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంస్థ వ్యవహారాలు కొందరి నిర్ణయాలకే పరిమితం కాకుండా, సభ్యులందరి సమక్షంలో చర్చించి ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. తాము అడుగుతున్న ప్రశ్నలు వ్యక్తిగత ఆరోపణలు కావని, సంస్థ సభ్యులుగా తమకు ఉన్న హక్కుల మేరకు లెక్కలు, వివరాలు కోరుతున్నామని పేర్కొంటున్నారు.

**- ముందు లెక్కలు.. ఆ తర్వాతే ఎన్నికల ప్రక్రియ!**

సభ్యత్వ రుసుములకు సంబంధించిన పూర్తి ఆర్థిక నివేదికను బహిర్గతం చేయాలని, వసూలైన నగదు ఎవరి బాధ్యతలో ఉందో వెల్లడించాలని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. బ్యాంకులో జమ చేసినట్లయితే సంబంధిత ఆధారాలను అందుబాటులో ఉంచాలని, సభ్యత్వ నమోదు కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఎన్నికల కమిటీల అధికార పరిధిని స్పష్టంగా ప్రకటించాలని కోరుతున్నారు. సభ్యుల సందేహాలను నివృత్తి చేయకుండా, ఆర్థిక లావాదేవీలపై స్పష్టత ఇవ్వకుండా ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు. శ్రీ సీతారామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ ప్రతిష్టను కాపాడాలన్నా, సభ్యుల మధ్య విశ్వాసాన్ని నిలబెట్టాలన్నా ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత, కమిటీల అధికారాల్లో స్పష్టత, ఎన్నికల నిర్వహణలో ప్రజాస్వామ్య విధానాలు తప్పనిసరిగా పాటించాలని సభ్యులు కోరుతున్నారు. ఈ అంశాలపై సంబంధిత కమిటీలు అధికారికంగా స్పందించి, సభ్యుల ముందు పూర్తి వివరాలు ఉంచాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

# మధిర ప్రజలకు దూరమైన ప్రభుత్వ వైద్యం

### పాత ప్రభుత్వ ఆసుపత్రిని తెరవండి - మధిర ప్రజల డిమాండ్




తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతకు ముందు మధిర మెయిన్ రోడ్ లో ప్రజలందరికీ సామాజిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉండేది. ఈ హాస్పిటల్ జనావాసాల మధ్య ఉండడం వల్ల మధిర పట్టణ ప్రజలు, అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు కూడా ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వచ్చి చూపించుకోవడానికి సరైన వైద్యం తీసుకోవడానికి అందుబాటులో ఉండేది. మధిర పట్టణంలో ఉండేటువంటి వృద్ధులకు బీపి, షుగర్ లాంటి పరీక్షలు చేయించుకోవడానికి, చిన్నపిల్లల వైద్యానికి, అంతేకాకుండా ఏ అనారోగ్య సమస్య వచ్చిన పేద మధ్యతరగతి ప్రజలకు పాత గవర్నమెంట్ హాస్పిటల్ అందుబాటులో ఉండేది. కానీ ప్రస్తుతం వంద పడకలతో ప్రాంతీయ ఆసుపత్రి వచ్చిందని అందరికీ అందుబాటులో ఉన్నటువంటి ఈ పాత ప్రభుత్వ ఆసుపత్రిని మూసివేశారు. ప్రాంతీయ హాస్పిటల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిలుగుమాడు దగ్గర ఉంది. మధిర పట్టణంలో ఉన్నవారు అంత దూరం వెళ్లి వైద్యం చేయించుకోవడం చాలా కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా అత్యవసర సమయంలో, రాత్రి వేళల్లో ప్రాంతీయ ఆస్పత్రికి వెళ్లడం మరింత భారంగా మారిందని చెబుతున్నారు. దీంతో చాలా మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. పేదలపై ఆర్థిక భారం పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంతకు ముందు పట్టణంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌ను తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలోనే ప్రజలకు సరైన ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. పట్టణ నడిబొడ్డున వైద్య సౌకర్యం ఉంటే పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రాంతీయ ఆసుపత్రిని ఈ ప్రాంతానికి ఒక గొప్ప ఆసుపత్రిగా తీర్చిదిద్దడం మంచిదేనని కానీ దానిని సాకుగా చూపించి మధిరలో అందరికీ అందుబాటులో ఉన్నటువంటి హాస్పటల్ ను మూసివేయడం సరికాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మధిర మున్సిపాలిటీలో నివసించేటువంటి పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని వీరి కోసం అయినా పాత ప్రభుత్వాసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సమస్యపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వెంటనే స్పందించి, మధిరకు పూర్తి స్థాయి ప్రభుత్వ వైద్య సౌకర్యం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వలస కూలీకి అండగా 'అన్నం ఫౌండేషన్'

### అనాథగా మారిన మృతదేహానికి వైకుంఠధామంలో అంత్యక్రియలు

### కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్రదానం చేయించిన వైనం




**ఖమ్మం కార్పొరేషన్, (జనంసాక్షి) :**

పొట్టకూటి కోసం స్వరాష్ట్రం వదిలి వలస వచ్చిన ఓ కూలీ అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోగా, కడసారి వీడ్కోలు పలికేందుకు కూడా ఆర్థిక స్తోమత లేని ఆ నిరుపేద కుటుంబానికి అన్నం ఫౌండేషన్ మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. ఒడిశా రాష్ట్రం బరంపురం ప్రాంతానికి చెందిన దుర్గారావు (45) జీవనోపాధి నిమిత్తం ఖమ్మం జిల్లాకు వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ దుర్గారావు మృతి చెందాడు. మృతదేహాన్ని స్వరాష్ట్రానికి తీసుకెళ్లేందుకు గానీ, ఇక్కడే అంత్యక్రియలు నిర్వహించేందుకు గానీ ఆర్థిక స్తోమత లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ప్రాంగణంలోనే బోరున విలపించారు. వారి దీనస్థితిని గమనించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వెంటనే 'అన్నం ఫౌండేషన్' వ్యవస్థాపకులకు సమాచారం అందించారు. దీనిపై అన్నం ఫౌండేషన్ ప్రతినిధులు తక్షణమే స్పందించి ఆసుపత్రికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఫౌండేషన్ కార్యాలయానికి తరలించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి, నేత్రదానం ప్రాముఖ్యతను వివరించి వారిని ఒప్పించడంతో దుర్గారావు నేత్రాలను సేకరింపజేశారు. అనంతరం మృతదేహానికి నూతన తెల్ల వస్త్రం కప్పి, పూలమాలలతో నివాళులర్పించి గౌరవప్రదంగా బల్లేపల్లిలోని వైకుంఠ ధామానికి తరలించారు. కుటుంబ సభ్యుల సమక్షంలోనే సంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని, సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.